RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి)

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 209 రంగారెడ్డి ఎడిటర్ : గంజి వెంకటేశ్ ఆదివారం , జులై 20 , 2025 పేజీలు : 8 వెల: 3 రూ

Volume: 03 Issue :209 Rangareddy Editor: Ganji Venkatesh Sunday, July 20, 2025 Pages:8 Price: 3/-

## అపోలోలో హైకోర్టు న్యాయమూర్తికి సిఎం పరామర్శ

హైదరాబాద్,జూలై19(పద్మక్రాంతి): జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హైకోర్టు న్యాయమూర్తి సీవీ భాస్కర్ రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు.





# కులగణనతో బిసిల అభ్యున్నతి.. సామాజిక న్యాయం

### తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా సిఎం అభివర్ణన

### ప్రభుత్వానికి నివేదిక అందచేసిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి





హైదరాబాద్,జూలై19(పద్మక్రాంతి): రాష్ట్రంలో జరిగిన కులగణన కేవలం డేటా సేకరణ కాదని.. ఇది తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి, సామాజిక న్యాయం అమలు చేసేందుకు కులగణన ఉపయోగపడుతుందన్నారు. కులగణనపై సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని నిపుణుల కమిటీ- ఎంసీహెచ్‌ఆర్‌డీలో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమైంది. 300 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. కులాల వారీగా వెనుకబాటుతనాన్ని విశ్లేషించిన కమిటీ-.. కొత్త పాలసీలతో పాటు- ప్రస్తుత విధానాలను మెరుగుపరిచేందుకు అవసరమైన సూచనలను నివేదికలో పొందుపర్చింది. కమిటీ సూచనలపై కేబినెట్‌లో చర్చించి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోనుంది. వెనుకబాటుతనంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య తేడాలు, వాటికి కారణాలను కూడా అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు మిగతా 3 లో

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై దుమారం

- పైలట్ ఆత్మహత్యే కారణమంటూ అమెరికన్ మీడియా కథనాలు
- మండిపడుతూ లీగల్ నోటీసులు పంపిన పైలట్ సంఘాలు



న్యూఢిల్లీ,జూలై19(పద్మక్రాంతి): అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి పైలట్‌నే కారణమంటూ అంతర్జాతీయ మీడియా ఊదరగొట్టింది. పైలట్ ఆత్మహత్య చేసుకోవడం వల్లే ఎయిరిండియా బోయింగ్ విమానం కూలిపోయిందంటూ వార్తలు వండి వార్చాయి. అయితే ఈ కథనాలను మొట్టమొదటి నుంచి పైలట్ సంఘాలు ఖండిస్తూనే ఉన్నాయి. తుది రిపోర్ట్ రాక ముందే ఎలా తప్పుడు కథనాలు ప్రసారం చేస్తారంటూ యూనియన్లు మండిపడ్డాయి. తాజాగా ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు పైలట్ సంఘాలు లీగల్ నోటీసులు పంపించాయి. తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాయి. పాశ్చాత్య మీడియాతో ప్రాథమిక నివేదికను తప్పుగా అర్థం మిగతా 3 లో

# 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి

- 750 కోట్లతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్
- శరవేగంగా సాగుతున్న కోచ్ ఫ్యాక్టరీ పనులు
- వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారీ
- పనులను పరిశీలించిన అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి



హనుమకొండ,జూలై19(పద్మక్రాంతి): ఖాజీపేట రైల్వే మానుఫ్యాక్చరింగ్ ప్రాజెక్ట్ వల్ల చాలా మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. దేశంలోనే ఇది.. పెద్ద రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ అని.. వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారవుతాయని మంత్రి వెల్లడించారు. 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి ప్రారంభం



అవుతుందని.. కాజీపేట నుంచి త్వరలోనే 150 లోకోమోటివ్‌లు కూడా ఎగుమతి అవుతాయని కేంద్రమంత్రి చెప్పారు. త్వరలోనే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని రైల్వే మంత్రి చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారతీయ రైల్వేలు పురోగమిస్తున్నాయని మంత్రి వెల్లడించారు. కాజీపేటలో 750 కోట్ల రూపాయలతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పనుల పరిశీలన నిమిత్తం శనివారం కేంద్రమంత్రులు యూనిట్‌ను సందర్శించారు. మిగతా 3 లో

## హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా



3 లో

- బిఆర్ఎస్ నుంచి రావడానికి అనేక ం కారణాలు
- పదవుల కోసం ఏనాడూ పార్టీ మారలేదు
- అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి అనేకులు కుట్ర
- కొందరు కడుపులో కత్తులు పెట్టుకుని మాట్లాడుతారు
- ఇకనుంచి స్టేట్ ఫైట్..నో స్ట్రీట్ ఫైట్
- హుజూరాబాద్ కార్యకర్తలతో ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు



# హైకోర్టు సిజెగా జస్టిస్ ఆపరేశ కుమార్ ప్రమాణం

- రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- సిఎం రేవంత్ తదితరుల హాజరు

హైదరాబాద్,జూలై19(పద్మక్రాంతి): తెలంగాణ హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్ లో మధ్యాహ్నం 12:30 గంటలకు జస్టిస్ ఏకే సింగ్ తో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు, డీజీపీ, హైకోర్టు న్యాయమూ-ర్తులు, తెలంగాణ మంత్రులు తదితరులు హాజరయ్యారు. కాగా తెలంగాణ హైకోర్టు ఏర్పాటైన తర్వాత జస్టిస్ ఏకే సింగ్ ఏడవ చీఫ్ జస్టిస్ గా నియమితులయ్యారు. త్రిపుర హైకోర్టు సీజేగా పనిచేస-ున్న ఆయన బదిలీపై తెలంగాణకు వచ్చారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన జస్టిస్ సుజయ్ పాల్ కోల్ కతా మిగతా 3 లో

## నగరంలోని కాలుష్యకారక పరిశ్రల తరలింపు



- ఓఆర్ఆర్ అవతలికి వేగంగా తరలించాల్సిందే
- ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి

హైదరాబాద్,జూలై19(పద్మక్రాంతి): ఓఆర్ఆర్ లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమలన్నిటిని ఔటర్ రింగ్ రోడ్డుకు వెలుపల తరలించే పక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆదాయ వనరుల మిగతా 3 లో

## చురుకుగా నైరుతి రుతుపవనాలు

- తెలంగాణలో పలుచోట్ల వర్షాలు



హైదరాబాద్,జూలై19(పద్మక్రాంతి): నైరుతి రుతు పవనాల ప్రభావంతో తెలంగాణలో రానున్న రెండ్రోజులు భారీ వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణకేంద్రం సంచాలకురాలు కె.నాగరత్న తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మరో ఐదురోజులపాటు- మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. ఈ ఐదు రోజులు ఎల్లో అలర్ట్, మూడో రోజు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు. తెలంగాణలోని వికారాబాద్, రంగారెడ్డి, ములుగు, భద్రాద్రి, జయశంకర్, జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపారు. ఈ ఏడాది షెడ్యూల్ కంటే ముందుగానే నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించినప్పటికీ ఆశించిన వర్షాలు కురవలేదు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు విత్తనాలు వేసి వర్షం కోసం ఎదురుచూశారు. వర్షాలు కురవాలని పూజలు చేశారు. ఎట్టకేలకు వరుణ దేవుడు కరుణించాడు. తెలంగాణలో కుండపోత వానలు కురుస్తున్నాయి. శుక్రవారం అత్యధిక వర్షపాతం నమైదైంది. ఆకాశానికి చిల్లుపడినట్లుగా కుండపోత వానలు కురిశాయి. రోడ్లు కాలువలను తలపించాయి. లోతట్టు- ప్రాంతాలు జలమయమ-య్యాయి. చెరువులు, కుంటలు జలకళను సంతరించుకుంటున్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ గుడ్ న్యూస్ అందించింది. తెలంగాణలో ఇక విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. నైరుతి రుతుపవనాలు తిరిగి యాక్టివ్ అయినట్లు- తెలిపింది. మరో రుతుపవన ద్రోణి ఏర్పడే అవకాశం ఉందని.. మరో ద్రోణి ఏర్పడితే భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.



## భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

- హైదరాబాద్ వాసులకు మంత్రి పొన్నం సూచన

సిద్ధిపేట,జూలై19(పద్మక్రాంతి): హైదరాబాద్‌లో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. జిహెచ్ఎంసి విభాగం ప్రత్యేక చర్యలు తీసుకుందని అన్నారు. హైదరాబాద్‌లో వర్షాలపై స్వయంగా ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ఎక్కడైనా ఇబ్బందుల ఉంటే వెంటనే మిగతా 3 లో



## జూబ్లీహిల్స్ గెలుపు మాదే: పిసిసి చీఫ్

హైదరాబాద్,జూలై19(పద్మక్రాంతి): జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థిని పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయిస్తుందని అన్నారు. ఎవరు పోటీలో ఉన్నా కాంగ్రెస్ విజయం లక్ష్యంగా కృషి చేస్తామని అన్నారు. బనకచర్ల విషయంలో హరీశ్‌రావు అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ప్రజల ఆకాంక్షల మేరకే తెలంగాణలో పాలన జరుగుతోందని వివరించారు. నిత్యం విమర్శలే లక్ష్యంగా హరీష్ రావు ఎజెండాగా ఉందన్నారు. అంతకుముందు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మురళీగౌడ్, సంజయ్‌గౌడ్ పార్టీలో చేరారు. వారికి మహేశ్‌కుమార్ గౌడ్ కండువా కప్పి ఆహ్వానించారు.



RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# మాయమవుతున్న మానవ విలువలు !

మాయమవుతున్నడమ్మా..మనిషన్న వాడు అన్న చందంగా మన సమాజాం తయారయ్యింది. హత్యలు, హత్యాచారాలు,అకృత్యాలు నిత్యకృత్యం అయ్యాయి. అమ్మాయిలు కనిపిస్తే అ÷-యాచారం చేసి చంపేస్తున్నారు. కాలేజీలకు వెళ్లాలంటేనే భయంకర పరిస్థితులు ఉన్నాయి. తోటి విద్యార్థి లేదా పాఠాలు చెప్పే టీచర్లు ఎవరు కాటేస్తారో తెలియని పరిస్థితి ఉంది. అత్యాచారంతో పాటు ఏకంగా హత్యలు చేసేస్తు న్నారు. ప్రతిఘటించినా కిరాతకంగా చంపేస్తున్నారు. మృగాళ్ల రాక్షసప్రవృత్తి మితిమీరి పోతోంది. భర్తలను చంపే భార్య..భార్యలను చంపే భర్తలు..ప్రేమ పేరుతో చంపే కుర్రాళ్లు..ఒంటరిగా వెళ్ళిన అమ్మాయిని కాపుకాసి ఎత్తుకెళ్లు హత్యాచారం చేయడం వంటివన్నీ నిత్యం చూస్తున్నాం. ఉపాధ్యాయ విద్యార్థిని పట్ల ఓ అధ్యాపకుడే వేధింపులకు పాల్పడితే..; కళాశాలకు వెళ్లిన విద్యార్థిని విగతజీవిగా తుప్పల్లో పడి ఉంటే ... మహిళలకు ఇంకేం భద్రత ఉన్నట్లు... భర్తలను వదించుకునే భార్యల క్రమసంఖ్య పెరుగు తోంది. ప్రియుడి మోజుల చంపేవారు కొందరు....ప్రియురాలి కోసం భార్యలను వదిలించుకునే వారు మరికొందరు... ఆస్తుల పంచాయితీల్లో అన్నాతమ్ములమనే భావన పోతోంది. అన్నను తమ్ముడు చంపడమో..తమ్ముడిని అన్నను చంపడమో మామూలు విషయం అయ్యింది. మద్యానికి బానిసలై తల్లిదండ్రులను కడతేరుస్తున్నారు. తల్లులను, తండ్రులను కడతేర్చడానికి వెనకాడడం లేదు. ఇలా దేశంలో ఎక్కడ చూసినా రోజుకు డజన్ల కొద్దీ సంఘటనలు వినాల్సి వస్తోంది. పోలీసులు అన్నా..జైలు అన్నా భయం లేకుండా పోతోంది. కొన్ని రోజులు జైలుకు వెళ్లి వద్దాంలే అన్న ధోరణి కనిపిస్తోంది. జైలుకు వెళతామన్న జ్ఞానం లేకుండా కడతేరు స్తున్నారు. ఇక అత్యార ఘటనలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఇటీవల హైదరాబాద్‌లో ఓ కూతరు ప్రియుడితో కలసి తల్లిని హత్య చేయించింది. వరంగల్‌లో ప్రియురాలు మోజులో పడి భార్యను నిర్లక్ష్యం చేయడంతో ఇటీవల ఓ డెంటిస్ట్ ఆత్మహత్యయ చేసుకుంది. ఇలా ఒకటనికాదు..వందలకొద్దీ అనేక ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. సమాజంలో పడిపోతున్న విలువలు, పెరుగుతున్న విష సంస్కృతికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. కోల్‌కతాలో వరుస హత్యాచార ఘటనలు..ఆందోళన కలిగించాయి. కోల్‌కత్తా లాకాలేజీ విద్యార్థినిపై సహ విద్యార్థుల అత్యాచారం,ఐఐఎం విద్యార్థినిపై కళాశాల హాస్టల్లోనే అఘాయి-ౖత్యం జరిగాయి. బెంగాల్‌లో అధికార పార్టీకి చెందిన విద్యార్థి సంఘం నాయకులు ఈ దుర్మార్గం వెనుక ఉన్నారని వార్తలు వచ్చాయి. గతేడాది ఆగస్టు 9వ తేదీన కోల్‌కతాలోని ఆర్‌జి కర్ హాస్పటల్లో జూనియర్ డాక్టర్ అత్యాచారానికి, హత్యకు గురి కావడం దేశవ్యాప్త ఆందోళనలకు దారి తీసింది. జాతీయ నేర నివారణ విభాగం గణాంకాల ప్రకారం.. దేశంలో రోజుకు 86 అత్యాచారాలు నమోదవుతున్నాయి. ఇందులో 90 శాతం దారుణాలు తెలిసిన వ్యక్తుల ద్వారానే జరుగు తుండడం గమనార్హం. బాధితుల్లో 10 శాతం మంది 18ఏళ్ల లోపు వారు కాగా, 66శాతం మంది 18-30 ఏళ్ల లోపువారు. దేశంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న హత్యాచార ఘటనలు ఆందోళన కలిగిస్తున్నారు. దేశంలో,రాష్ట్రంలో విద్యార్థినులపై జరుగుతున్న దారుణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సామాజికంగా, శాంతిభద్రతల పరంగా మన వెనుక బాటుతనాన్ని, పాలకుల నిర్లక్ష్య, నిర్లిప్త ధోరణులను ఎత్తి చూపుతు న్నాయి. చదువుకునే చోట విద్యార్థినులకు తగిన భద్రత కరువైన సంఘటనలు ఇటీవల అనేకం వెలుగు చూశాయి. విద్యా నైపుణ్యాలను అందించి, వికాసానికి తోడ్పడాల్సిన విద్యాలయ ప్రాంగణాలు కూడా అమ్మాయిల పట్ల అభద్రతా వలయాలుగా మారటం విచారకరం. ఒడిషాలో బిఇడి విద్యార్థిని ... తనపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న అధ్యాపకుడి మీద ఫిర్యాదు చేసినా యాజమాన్యం పట్టించుకోకపోవడం దారుణం. బాధితురాలి ఆవేదనపై సంబంధిత అధికారులు, పోలీసులు తగు విధంగా స్పందించనప్పుడు - అది వేధించేవాడికి మరింత బలమవుతుంది. ధైర్యాన్ని కూడగట్టుకొని ఫిర్యాదు చేసిన బాధితురాలి ఆత్మస్థయిరాన్ని దెబ్బ తీస్తుంది.ఈ దుస్థితే భవిష్యత్తు లో ఉపాధ్యాయినిగా ఎదగాల్సిన విద్యార్థిని బలన్మరణానికి దారి తీసింది. ఫిర్యాదు చేసినప్పుడు స్పందించని కళాశాల యాజమాన్యంపైనా, అధికారుల పైనా ఒడిశాలో పెద్దఎత్తున నిరసన వ్యక్తమవు తోంది. విద్యార్థి సంఘాలు గురువారం రాష్ట్ర బంద్ పాటించాయి. కడప జిల్లా పొద్దుటూరుకు చెందిన ఇంటర్ విద్యార్థిని కళాశాలకు వెళ్లి, గండికోటలో అనుమానాస్పద స్థితిలో విగతజీవిగా కనిపించింది. ఏం జరిగిందో పోలీసు దర్యాప్తులో తేలాల్సి ఉంది. కొద్ది రోజుల క్రితం కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో పారా మెడికల్ విద్యార్థినులు... తమను ల్యాబ్ అసిస్టెంటు, మరో ముగ్గురు సిబ్బంది లైంగిక వేధింపులకు గురి చేస్తున్నట్టు- ఫిర్యాదు చేశారు. ఏలూరులోని స్పోర్ట్స్ అథారిటీ- ఆఫ్ ఇండియా కేంద్రంలో క్రీడాకారిణుల పట్ల కోచ్‌లు లైంగిక వేధింపులకు పాల్పడినట్టు- గత నెలలో వచ్చిన వార్తలు సంచలనం కలిగించాయి. చదువుకున్న చోట, శిక్షణ పొందుతున్న చోట విద్యార్థినులకు రక్షణ లేకపోవటం అత్యంత విచారకరం. తమ మాట వినకుంటే భవిష్యత్తుకు నష్టం కలిగి స్తామన్న బెదిరింపులతో కొంతమంది శిక్షకులు, అధ్యాపకులు, సిబ్బంది వికృత చేష్టలకు పాల్పడడం నిత్య కృత్యంగా మారుతోంది. ఇలాంటి వాటిపై కొద్దిపాటి సమాచారం తమ దృష్టికి వచ్చినా యాజమాన్యాలూ, అధికారులూ తక్షణ చర్యలు తీసుకోవాలి. ఏ పేరుతో ఆలస్యం చేసినా అది దుర్మార్గుల దుశ్చేష్టలకు ఊతమిచ్చినట్టే అవుతుంది. అలాగే, నేర నిరూపణ చేయటంలోనూ పోలీసు యంత్రాంగం తరచూ విఫలమ వుతోంది. సంచలనం కలిగించిన ఆయేషా, రిషితేశ్వరి ఉదంతాలు రెంటిలోనూ నిందితులకు శిక్ష పడలేదు. దర్యాప్తులో చోటు- చేసుకునే వైఫల్యాలు కూడా నేర ప్రవర్తకులకు పరోక్ష ధైర్యాన్నిస్తాయి. ఈ విష సంస్కృతికి అడ్డుకట్ట వేయాలంటే కఠిన శిక్షలు విధాల్సిందే. మరణశిక్షలకు సైతం వెనకాడరాదు. అలాగే చిన్నిప్పటి నుంచే విలువలతో కూడా పాఠ్యాం శాలు బోధించాలి. మన కుటంబ వ్యవస్థ గురించి బోధనలు జరగాలి. హితోపదేశాలకు సంబంధించిన పాఠాలు చెప్పాలి. మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్లుగా మన పాఠ్యాంశాలను మార్చుకోవాల్సి ఉంది. ఉరుకులు పరుగుల జీవితంలో పిల్లల నడవడిని తల్లదండ్రులు పట్టించుకోవడం లేదు. మళ్లీ మన విద్యావిధానం, విలువలు, సంస్కృతి తదితర అంశాలనో బోధనగా చేర్చి మార్పునకు కృషిచేయాల్సి ఉంది. సమజాంలో టీచర్లు ముందుగా మారాలి. రాజకీయ నాయకులు, మేధావులు ఉత్తమ విద్యావిధానం కోసం పాటుపడాలి. అప్పుడే కొంతయినా మార్పు రాగలదు.

# ఆర్థిక నేరగాళ్లా కాంగ్రెస్‌ను విమర్శించేది?

- పదేళ్లు దోపిడీ చేసిన వారికి మాట్లాడే హక్కు లేదు
- కెటిఆర్ తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

హనుమకొండ,జూలై18(పద్మక్రాంతి):



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌కు జైలు జీవితం తప్పదని కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. అవినీతిలో కూరుకు పోయి, ఆర్థిక అవతవకలకు పాల్పడిన వారు అదేపనిగా ప్రభుత్వంపైనా, సిఎం రేవంత్‌పైనా విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కెటిఆర్ తీరు మార్చుకోకపోతే తగిన బుద్ధిచెబుతామని కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. వరంగల్‌కు ఇచ్చిన హామీలను మరిచిన దొంగ కేటీఆర్ అని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసే అభివృద్ధి కేటీఆర్‌కి కనిపించడం లేదా... కళ్లు కనిపించకపోతే డాక్టర్ వద్దకు తీసుకుపోతానని నాయిని రాజేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం హనుమకొండలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ తదితరులు రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్లలో తెలంగాణకు ఏం చేశారని ప్రశ్నించారు. పదిమంది లంపెన్ గ్యాంగులతో కేటీఆర్.. కాంగ్రెస్ నేతలపై దాడులకు దిగుతున్నారని నాయిని రాజేందర్ రెడ్డి ఆరోపించారు . తాము తలచుకుంటే రోడ్లపై కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు తిరగలేరని హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శిస్తే చూస్తు ఊరుకోమని వార్నింగ్ ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి సీఎం పదవి రాకముందు దూకుడుగా ఉండేవాళ్లమని... ఇప్పుడు తమ చేతులని హై కమాండ్ కట్టేస్తోందని చెప్పుకొచ్చారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తుపై మీ చెల్లె కవిత చెప్పింది నిజం కాదా అని ఎమ్మెల్యే నాయిని ప్రశ్నల వర్షం కురిపించారు. మాజీమంత్రి కేటీఆర్ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని కాంగ్రెస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు విమర్శించారు. శవాలపై పేలాలు ఏరుకునే రకం కేటీఆర్ అని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి జోలికి వస్తే ఊరుకోమని హెచ్చరించారు. కేటీఆర్ ఆర్థిక నేరస్తుడని.. ఆయన కుటుంబం అంతా నేరపూరితమైందని ఆరోపించారు. మాజీ మంత్రి ఆర్కే రోజా రొయ్యల పులుసుకు మీ నాన్న కేసీఆర్ అలవాటు- పడితే.. నువ్వు లెగ్గులు,పెగ్గులకు అలవాటు పడ్డావని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రజల్లోకి రాకుండా ఫాంహోస్‌లో ఏం చేస్తున్నారని ఎమ్మెల్యే నాగరాజు ప్రశ్నించారు. ఇకముందు విమర్శించే ముందు మాటలు జాగ్రత్తగా రావాలని అన్నారు.

# ఆర్థికాభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి

- ఐసిఎఐ అత్యంత గౌరవనీయమైన సంస్థ
- ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్‌హౌస్
- రానున్న మూడేళ్లలో ఏపిలో మోడల్ ఎడ్యుకేషన్ లక్ష్యం
- అభివృద్ధిలో పోటీపడడమే మా కర్తవ్యం
- రాజకీయ ఘర్షణలు మా అభిమతం కాదు
- ఐసిఎఐ గుంటూరు చాప్టర్ సమావేశంలో మంత్రి లోకేశ్

గుంటూరు,జూలై18(పద్మక్రాంతి):







ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా అన్నది భారతదేశ మేధోశక్తికి వెన్నెముక లాంటిదని.. ఐసిఎఐ స్థాపించి 76 సంవత్సరాలు నిండినా ఆ సంస్థ ఇప్పటికీ యవ్వనంగానే ఉందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్ అన్నారు. ఈ సంస్థ భారతదేశంలో అతిపెద్ద సంస్థగా మా-త్రమే కాదు, ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్‌హౌస్‌గా ఉందన్నారు. గుంటూరు బండ్లమూడి గార్డెన్స్ లో ఐసిఎఐ గుంటూరు చాప్టర్ ఆధ్వర్యాన స్ఫూర్తి పేరుతో నిర్వహించిన మెగా సిఎ విద్యార్థుల సమావేశానికి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఐసిఎఐ ప్రపంచంలోనే అత్యంత గౌరవనీయమైన, విశ్వ-సనీయ సంస్థగా గుర్తింపు పొందిందన్నారు. ప్రపంచంలో ఫోరెన్సిక్ అకౌంటింగ్ ప్రమాణాలతో పనిచేస్తున్న మొట్టమొదటి సంస్థ ఇదని.. ఐసిఎఐ ద్వారా 10లక్షలమందికి పైగా చార్టర్డ్ అకౌంటింగ్ విద్యను అభ్యసిస్తుండగా, ప్రతిఏటా 2లక్షలమంది పరీక్షలు రాస్తున్నారన్నారు. 4.07 లక్షల మంది సభ్యులు, 54 విదేశీ చాప్టర్లు కలిగిన అతిపెద్ద సంస్థ ఐసిఎఐ. వ్యాపారం ఎక్కడ ఉంటే భారత్ అక్కడ ఉంటుందని.. భారత్ ఎక్కడ ఉంటే అక్కడ ఐసిఎఐ ఉంటుందని లోకేష్ అన్నారు. తాను చార్టర్డ్ అకౌంటెంట్ కాకపోయినా స్టాన్‌ఫోర్డ్ ఎంబీఏ గ్రాడ్యుయేట్‌గా సిఎ ప్రాధాన్యత తెలుసన్నారు. సౌత్ ఆసియా లోనే మొట్టమొదటి క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతిలో ఆవిష్కృతం కాబోతోంది. గతంలో జన్మభూమి, స్వయం సహాయక సంఘాలు, ఇ-గవర్నెన్స్, ఐటీ- హబ్‌లతో రాష్ట్ర చిత్రపటాన్ని మార్చేసిన చంద్రబాబునాయుడు... ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీతో ఏపి రూపురేఖలు మార్చబోతున్నారు. మేం మార్పుకోసం వేచిచూడకుండా ఇక్కడ నుంచే మార్పునకు శ్రీకారం చుడుతున్నాం. పెట్టుబడుల కోసం పొరుగు రాష్ట్రాలతో పోటీపడుతున్నాం. అభివృద్ధి కోసం పోటీపడ తామే తప్ప.... రాజకీయ ఘర్షణ మా అభిమతం కాదు. అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో ముందుకు వెళ్తున్నాం. కర్నూలులో డ్రోన్ సిటీ-, కడపలో స్టీల్ ఎ÷-లాంట్, విశాఖలో ఏ ఎన్ ఎస్ ఆర్, సత్య జిసిసితో పాటు- ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంటు- రాబోతున్నాయి. నేను విజనరీ లీడర్ చంద్రబాబు గారినుంచి స్ఫూర్తి పొందాను. ఆయన 75ఏళ్ల వయసులో 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తున్నారు. మాన్యుఫాక్చరింగ్, ఎనర్జీ, ఐటి, ఫార్మా... అన్ని రంగాల్లో ఏపీని నెం.1 గా నిలపాలన్నదే మా లక్ష్యం. రాబోయే మూడేళ్లలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తెచ్చేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నా. యువత రాజకీయాల్లోకి రావాలి, తెలుగుదేశం పార్టీ యువత, విద్యావంతులను ప్రోత్సహిస్తుంది. మహిళా సాధికారిత ద్వారానే సమాజాభి వృద్ధి సాధ్యం. మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలి. 1992లో చంద్రబాబు గారు ప్రారంభించిన హెరిటేజ్ ను నా తల్లి భువ-నేశ్వరి, భార్య బ్రహ్మణి సమర్థవంతంగా నిర్మిస్తున్నారు. నేటి ప్రపంచంలో, ఐక్యూ మంచిది, ఈక్యూ మంచిది. కానీ టిక్యూ కూడా తప్పనిసరి. పదునుగా, నైతికంగా, తాజాగా ఉండండి. మీరే మా పెట్టుబడి. లక్ష్యసాధనపై దృష్టి కేంద్రీకరించి, ఆచరణాత్మకంగా, సానుకూలంగా ఉండండి. మీరు ఎంచుకున్న ప్రయాణం కష్టమైందే కానీ మీకు బంగారు భవిష్యత్తు ఉంటుంది. సీనియర్లు, మెంటర్లు, మెరుగైన ఎకోసిస్టమ్ ద్వారా మెళుకువలు నేర్చుకోండి. మీ తల్లిదండ్రులు మిమ్మల్ని నమ్ముతారు, మేము మిమ్మల్ని నమ్ముతాము. సిఏ ఉత్తీర్ణత సాధించడం కేవలం ఒక మైలురాయి కాదు, ఇది మీ జీవితానికి మణిహారం లాంటిది. నిద్రపోతున్న వారిని మేల్కొల్పండి, దేశాన్ని మేల్కొల్పండి అన్నది ఐసిఎఐ నినాదం. భారతదేశ ఆర్థికవ్యవస్థకు మీరే గుండెకాయ. సిఏలు పాలనా వ్యవస్థలోకి వస్తే అవినీతిని రూపుమాపడం సులభతరమవుతుంది. మనమంతా కలసి భారతదేశాన్ని, ఆంధ్రప్రదేశ్ ను ప్రగతిపథం వైపు నడిపిద్దాం. భవిష్యత్తు మీది, లక్ష్యం మాది, ప్రభుత్వం మీతో ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి అవసరమైన విధానాల రూపకల్పనలో సిఏలు భాగస్వాములు కావాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఇది కేవలం ఒక కోర్సు కాదు, నిబద్ధత కూడుకున్న విద్య అన్నారు. మా కుటుంబ వ్యాపారాల్లో సిఏల కష్టాన్ని నేను ప్రత్యక్షంగా చూశాను. వ్యాపారాల్లో స్పష్టత లోపించినపుడు మేము సిఏ వైపే చూ-స్తాము. పాలనా వ్యవస్థలో బడ్జెట్ ఆమోదం ఉన్న ప్రతి ప్రభుత్వ ఫైల్‌కు ఆడిటర్ల ఆమోద ముద్ర అవసరం. వ్యవస్థపై నమ్మకం కోసం మేము చార్టర్డ్ అకౌంటెంట్‌పై ఆధారపడతాం. సీఏలు కేవలం సంఖ్యా విశ్లేషకులు మాత్రమే కాదు, వారు ఆర్థిక వృద్ధి చోదకులు. వారు వ్యాపారాలకు మూలధనాన్ని సేకరించడానికి, ఉద్యోగాలను సృష్టించడానికి సహాయం చేస్తారు. సేకరించిన ప్రతి రూపాయి, సృష్టించ బడిన ప్రతి ఉద్యోగం కథలో సీఏ పాత్ర ఉంటుంది. మా ప్రభుత్వం సీఏల ఇన్‌పుట్‌లకు విలువ ఇస్తుంది, పాలనా నిర్ణయాలలో మేము సీఏలను సంప్రదిస్తాము. మీరు బ్యాలెన్స్ షీట్‌లను మాత్రమే ధృవీకరించరు, రాష్ట్ర ఆర్థిక వెన్నెముకను తయారు చేస్తారు. న్యూ ఏజ్ సీఏ అనేది కాలిక్యులేటర్ కంటే ఎక్కువ. నేటి సీఏలు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రపంచవ్యాప్తంగా అవగాహన, ఎఐ ఆధారిత కమ్యూనికేషన్, నైతికత కలిగి ఉండాలని సూచించారు. భారతదేశ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఫ్యాక్టరీ గుంటూరు నగరం అని, ఆశ్చర్యకరంగా గుంటూరు సిటీ- వైద్యులు, ఇంజనీర్లకంటే ఎక్కువగా సిఏలను తయారుచేస్తోంది. డాక్టర్లు, ఇంజనీర్లకంటే సిఏ చదువుతున్న 10వేలమంది విద్యార్థుల సంఖ్య ఎక్కువ. అత్యుత్తమ ప్రతిభ, అధిక ఉత్తీర్ణత శాతంతో సమున్నత లక్ష్యాలు కలిగిన చార్టర్డ్ అకౌం-టె-ంట్లు- గుంటూరుకే సొంతం. గుంటూరు నుండి గల్ఫ్, అమెరికా, ఆస్ట్రేలియా వరకు విస్తరించిన తెలుగు ఈఆలు భారతదేశం గర్వపడేలా ప్రతిభను చాటు-తున్నారు. సిఏ వృత్తిలో ప్రవేశించడం కష్టం, విస్మరించడం అసాధ్యం. సిఏ కోర్సు కష్టతరమైనది అయినప్పటికీ యువతను ఉన్నత శిఖరాల్లో నిలబెడుతుంది. వజ్రాన్ని తయారుచేయడం ఎంతకష్టమో సిఏ డిగ్రీ సాధించడం కూడా అంతే కష్టం అన్నారు. సిఏ వృత్తిపన్నులు, చట్టం, బ్యాంకింగ్, పెట్టుబడులు, సాంకేతికత, విధానం వంటి రంగాల్లో విస్తరించి ఉంది. ప్రతి బ్యాలెన్స్ షీట్ వెనుక ఒక టాలెంట్ బ్రెయిన్ ఉంటుందన్నారు. గతంలో 10 నుంచి 12శాతం వరకు వృద్ధి రేటు సాధించిన మనం, నిర్ణీత లక్ష్యాన్ని చేరుకోవడానికి భవిష్యత్తులో 15శాతం వరకు వృద్ధిరేటు- సాధించాల్సి ఉంటుంది. ఈ మహోన్నత లక్ష్యసాధనలో చార్టర్డ్ అకౌంటెంట్లు- కీలకపాత్ర వహించాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఐసిఎఐ వైస్ ప్రెసిడెంట్ డి.ప్రసన్నకుమార్, సదరన్ ఇండియా రీజనల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ ముప్పాళ్ల సుబ్బారావు, గుంటూరు బ్రాంచి చైర్మన్ ఎన్.రాజశేఖర్, సదరన్ ఇండియా చార్టర్డ్ అకౌంటెంట్స్ స్టూడెంట్స్ అసోసియేషన్ గుంటూరు బ్రాంచ్ చైర్మన్ చింతా రఘునందన్, వైస్ చైర్మన్ బి.ఝాన్సీ లక్ష్మి, కార్యదర్శి వనిమిరెడ్డి వి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని ఎలా అంటారు

- ఇది కాంగ్రెస్ విధానాలకు పూర్తిగా వ్యతిరేకం
- రేవంత్ వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా ౦ రాజగోపాల్ అభ్యంతరం

హైదరాబాద్,జూలై19(పద్మక్రాంతి):



పదేళ్లూ నేనే సిఎం అని రేవంత్ రెడ్డి అనడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం అని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఇలా అనడం కాంగ్రెస్‌లో లేదని ఆయన శనివారం ట్వీట్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటె-డ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... 2034 వరకు ఈ పాలమూరు బిడ్డ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటాడని, పాలమూరు గడ్డ నుంచి ప్రభుత్వాన్ని నడిపిస్తాడని అన్నారు. అయితే ఈ వ్యాఖ్యలపై మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ రేవంత్ వ్యాఖ్యలను తప్పు పట్టారు. రాబోయే పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని రేవంత్ రెడ్డి ప్రకటించు కోవడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం అన్నారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌లో అధిష్ఠానం ఆదేశాల మే-రకు, ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రి ఎన్నిక ఉంటుంది. తెలంగాణ కాంగ్రెస్‌ను వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలను నిఖార్సయిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహించరుని అంటూ కామెంట్ రాశారు.

# టిటిడిలో అన్యమతస్థుల తొలగింపు

- నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేసిన టిటిడి

తిరుపతి,జూలై19(పద్మక్రాంతి):

నలుగురు అన్యమత ఉద్యోగులని తిరుమల తిరుపతి దేవస్థానం సస్పెండ్ చేసింది. ఈ మేరకు శనివారం టీటీడీ ప్రకటన విడుదల చేసింది. టీటీడీలో పనిచేస్తున్న బి.ఎలిజర్, డిప్యూటీ- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (క్వాలిటీ- కంట్రోల్), ఎస్. రోసి, స్టాఫ్‌నర్స్(బర్డ్ ఆస్పత్రి), ఎం.ప్రేమావతి, గ్రేడ్ -1 ఫార్మసిస్ట్ (బర్డ్ ఆస్పత్రి), అదేవిధంగా డా.జి.అసుంత. ఎస్వీ ఆయుర్వేద ఫార్మసీల్లో విధులు నిర్వహిస్తున్న ఈ నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు టీటీడీ అధికారులు తెలిపారు. సదరు నలుగురు ఉద్యోగులు క్రిస్టియన్ మతాన్ని అనుసరిస్తున్నారని.. అందుకు సంబంధించిన ఆధారాలు, వీరిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సస్పెండ్ చేశామని అధికారులు తెలిపారు. వీరు టీటీడీ ప్రవర్తనా నియమావళిని పాటించలేదని అన్నారు. హిందూ ధార్మిక సంస్థకు ప్రాతినిధ్యం వహించే ఉద్యోగులుగా విధులు నిర్వర్తిస్తూ బాధ్యతారహితంగా వ్యవహరించారని చెప్పారు. ఈ క్రమంలో టీటీడీ విజిలెన్స్ విభాగం సమర్పించిన నివేదికను, ఇతర ఆధారాలను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు సదరు నలుగురు ఉద్యోగులను తక్షణమే సస్పెండ్ చేశామని టీటీడీ అధికారులు పేర్కొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,జూలై19(పద్మక్రాంతి):

హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా అని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హుజూరాబాద్ నుంచే అనేక పోరాటాలు చేశామన్నారు. కొందరు సామాజిక మధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస-్తున్నారని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి నుంచి బయటికి రావడానికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. తాను పదవుల కోసం పార్టీ మారలేదని చెప్పారు. హైదరాబాద్‌లోని శామీర్‌పేటలో హుజూరాబాద్ భాజపా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్‌కు నా నిర్ణయాలు మొహమాటం లేకుండా చెప్పాను. గతంలో హుజూరాబాద్ ఉపఎన్నికల్లో ప్రజల ఆత్మగౌరవం గెలిచింది. నేను అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా. గతంలో హుజూరాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో నా ఓటమికి చాలా మంది కుట్రలు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నా అడుగు పడని గ్రామాలు లేవు. నేను పోరాటాలు చేస్తే కరీంనగర్ ప్రజలు అండగా ఉండేవారు. హుజూరాబాద్ గడ్డలో ప్రతి గ్రామంలోని వార్డు సభ్యుడిని గెలిపిస్తామని ఈటల తెలిపారు. కార్యకర్తలకు అండగా ఉంటానని, వారిని కడుపులో పెట్టుకుని కాపాడు కుంటానని అన్నారు. ఇదే సందర్భంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కి పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. హుజురాబాద్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శామీర్‌పేట్‌లోని ఈటెల రాజేందర్ ఇంటికి శనివారం కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి రాజేందర్ మాట్లాడారు. హుజురాబాద్ తెలంగాణ ప్రతీకకు అడ్డా అని ఉద్ఘాటించారు. ఇక నుంచి అక్కడ స్ట్రేట్ ఫైట్ ఉంటుందని.. స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉండదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలను దాటి తాను ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు. అప్పుడు కేసీఆర్ తన విషయంలో చేసింది అదేనని గుర్తుచేశారు. అయినా హుజురాబాద్ బిడ్డలు తనను కాపాడుకున్నారని ఉద్గాటించారు. తాను అలాగే వారిని కాపాడుకుంటానని మాటిచ్చారు. దక్షిణ భారతదేశంలో తన నియోజకవర్గానికి నేరుగా వచ్చి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశం పెట్టారని ఎంపీ ఈటెల రాజేందర్ గుర్తుచేశారు. శత్రువుతో కొట్లాడవచ్చు కానీ కడుపులో కత్తులు పెట్టుకొనే వారితో పోరాటం చేయలేమని విమర్శించారు. భారతీయ జనతా పార్టీలో అన్నిరకాల అంశాలని పరిగణనలోకి తీసుకుంటారనే ఈ పార్టీలో చేరానని చెప్పుకొచ్చారు. తెలంగాణలో తాను తొక్కని ఇంటి గడప లేదని.. తనకు తెలియని వారు లేరని... బీసీ బిడ్డగా తాను మంత్రి పదవులు పొందానని గుర్తుచేశారు. వీరుడు ఎక్కడ భయపడడు. హుజురాబాద్ గడ్డ మీద తన ప్రతి అనుచరుడు ఉంటారని వెల్లడించారు. తన సర్పంచులు, ఎంపీటీసీలు, తన వార్డ్ మెంబర్లు కూడా ఉంటారని తెలిపారు. దేశ ప్రధాని వ్యక్తుల కోసం కాకుండా వ్యవస్థ నిర్మాణం కోసం పని చేస్తున్నారని చెప్పారు. మనమంతా దేశ ధర్మం కోసం కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో కొంతమంది ఉంటారని.. ఇతరులను ఎదగనివ్వకుండా చేయడమే వాళ్ల పని విమర్శించారు. కచ్చితంగా హుజూరాబాద్ వస్తా.. మీ వెంట ఉంటానని హామీ ఇచ్చారు. తనను ఏడుసార్లు గెలిపించారని... ఎవరికీ భయపడేది లేదని రాజేందర్ స్పష్టం చేశారు. రాజకీయాల్లో చిన్న మనస్కులు, కురుస మనస్తత్వం ఉన్న వాళు ఉంటారని తెలిపారు. వాళ్లు కడుపులో కత్తులు పెట్టుకొని ఉంటారుని.. అలాంటిది వారితో యుద్ధం చేయడం కష్టమే కానీ ఎదురెల్లి నిలబడాలని చెప్పుకొచ్చారు. ఇక నుంచి హుజురాబాద్‌లో ప్రతి మండలానికి ఒక కార్యాలయం ఉంటుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ,కేసీఆర్ లాంటి వాళ్లతో తాను కొట్లాడానని గుర్తుచేశారు. సముద్రంలో తుఫాన్ వచ్చే ముందు సైలెంట్‌గా ఉంటదని చెప్పుకొచ్చారు. తన లాంటి వాళ్లు మాట్లాడితే సమాజం రియాక్ట్ అవుతుందని.. తాను ప్రజల నుంచి వచ్చిన వాడినని, ప్రజలే తనకు న్యాయ నిర్ణేతలని ఈటెల స్పష్టం చేశారు.

# కులగణనతో బిసిల అభ్యున్నతి..సామాజిక న్యాయం

మొదటి పేజీ తరువాయి



పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమైందని.. దేశానికి రోల్ మోడల్‌గా మారుతుందని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది.
రాష్ట్రంలో చేపట్టిన కులగణనను అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ- ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించింది. ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో ఇండిపెండెంట్ ఎక్స్పర్ట్ వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలోని నిపుణులు సమావేశమయ్యారు. సీఎంతో పాటు- డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు సిఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సాంఘీక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఈ.శ్రీధర్, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. శరత్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వర్కింగ్ గ్రూప్ ఛైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కంచె అయిలయ్య, సభ్యులు ప్రొఫెసర్ శాంతా సిన్హా, ప్రొఫెసర్ హిమాన్షు, డా. సుఖదేవ్ తొరాట్, నిఖిల్ డే, ప్రొఫెసర్ భాంగ్య భూక్య, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, ప్రొఫెసర్ జీన్ డ్రెజ్, ప్రొఫెసర్ థామస్ పికెట్టి, ప్రవీణ్ చక్రవర్తి, సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి ఈ సందర్భంగా తమ నివేదికను అందించారు. ఈ సర్వే సైంటిఫిక్ అని నిరూపిత మైందని, తెలంగాణ నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమని, దేశానికి రోల్ మోడల్ గా మా-రుతుందని నిపుణుల కమిటీ- అభిప్రాయపడింది.
నిపుణుల కమిటీ- సమర్పించిన నివేదికలోని అంశాలను, సూచనలను కేబినెట్ లో చర్చించి ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటు-ంది. సామాజిక న్యాయం, అన్ని వర్గాల సాధికారత లక్ష్యంగా దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, కుల సర్వేను నిర్వహించింది. మొదటి దశలో 2024 నవంబర్ 6వ తేదీ నుంచి డిసెంబర్ 25వ తేదీ వరకు 50 రోజుల పాటు- రాష్ట్రమంతటా సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం జనాభాకు చెందిన సమాచారం సేకరించేందుకు ప్రతి జిల్లాలో ప్రతి 150 కుటుంబాలను ఒక బ్లాక్ గా ఎంచుకుంది. ఒక్కో బ్లాక్ కు ఒక ఎన్యుమరేటర్ను, ప్రతి 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ను నియమించింది.
రాష్ట్రవ్యాప్తంగా 1,03,889 మంది ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లతో శాస్త్రీయంగా సర్వే చేయించింది. మొదటి విడతలో రాష్ట్రంలో రాష్ట్రంలో 96.9 శాతం కుటు-ంబాలను సర్వే చేసి ఆయా కుటుంబాల వివరాలను 36 రోజుల్లో డేటా ఎంట్రీ- చేయించింది. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ చేసిన కుటు-ంబాలు కొన్ని వేర్వేరు కారణాలతో సర్వేలో తమ వివరాలు నమోదు చేయకపోవటంతో ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు రెండో విడతలో వివరాల నమోదుకు అవకాశం కల్పించింది. మీ సేవా కేంద్రాలు, జీహెచ్ఎంసీ, ఎంపీడీవో ఆఫీసులు, వెబ్సైట్ ద్వారా తమ వివరాలకు నమోదు చేయించింది. ఈ సర్వే వివరాల నివేదికను ప్రభుత్వం అసెంబ్లీకి సమర్పించింది. సర్వే ఫలితాలను అధ్యయనం చేసి విధాన నిర్ణయాలను రూపొందించేందుకు వీలుగా సర్వే డేటాను విశ్లేషించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలో 11 మంది సభ్యులతో స్వతంత్ర నిపుణుల వర్కింగ్ గ్రూప్ను ఏర్పాటు చేసింది. సర్వే ఫలితాలను విశ్లేషించి వివరణాత్మక నివేదికను అప్పగించే బాధ్యతను ఈ నిపుణుల కమిటీకి అప్పగించింది. వివిధ దఫాలుగా సమావేశాలు జరిపిన కమిటీ- డేటాను సేకరించిన పద్ధతి నిశితంగా ఉందని గుర్తించింది. ప్రభుత్వ విధానాల రూపకల్పనతో పాటు- ఇప్పుడు అమల్లో ఉన్న విధానాలను మెరుగుపరిచేందుకు, సామాజిక న్యాయం, సామాజిక సాధికారత మరియు వెనుకబడిన బలహీనవర్గాల వర్గాల అభ్యున్నతిని మెరుగుపరిచేందుకు సహాయపడుతుందని సూచించింది.

# 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి

మొదటి పేజీ తరువాయి

కేంద్రమంత్రి.. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. అనంతరం అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ..కాజీపేటలో మెగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కేంద్రం నిర్మిస్తోందని..పనులు వేగంగా సాగుతున్నాయని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని.. ఆ కోరికను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చారని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు.





భవిష్యత్తులో కాజీపేట ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. వరంగల్ ప్రజల కోరికను ప్రధాని నరేంద్ర మోడీ నెరవేర్చారని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కాజీపేట రైల్వేకోచ్ పరిశ్రమ అనేది వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ అనేది 40 ఏళ్ల పోరాటమని, పివి నరసింహారావు కూడా కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ కోసం ప్రయత్నించారని కిషన్ రెడ్డి అన్నారు. రైల్వే వ్యాగన్లు, కోచ్ లు, ఇంజిన్ల తయారీ పరిశ్రమను కాజీపేటకు ప్రధాని మంజూరు చేశారని, మోడీ ఏదైనా మాట ఇస్తే.. తప్పకుండా నెరవేరుస్తారని పేర్కొన్నారు.మోడీ గ్యారెంటీకి ప్రతిరూపమే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అని కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని స్వయంగా భూమిపూజ చేశారని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీతో 3 వేల మందికి నేరుగా ఉపాధి కల్పిస్తామని, తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తున్నాం అని తెలియజేశారు. వరంగల్ కు ఎయిర్ పోర్టు కూడా ఇప్పటికే రావాల్సి ఉందని, ఎయిర్ పోర్టుకు భూములివ్వాలని గతంలో మాజీ సిఎం కెసిఆర్ ను కోరామని చెప్పారు. భూసేకరణ గురించి ఈ ప్రభుత్వాన్ని కూడా అడుగుతున్నామని, ఎంత త్వరగా భూములిస్తే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు పూర్తవుతుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాజీపేట మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తెలంగాణ ప్రజల చాలా ఏళ్ల కల అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

# స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే.. స్వచ్ఛాంధ్రప్రదేశ్ కావాలి

- ఆగస్టు కల్లా సచివాలయంలో ప్లాస్టిక్ నిషేధం
- ప్రజలంతా ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలి
- నేరచరితులను చెత్తలాగా ఊడ్చేయాలి
- గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీతో విద్యుత్ ఉత్పత్తి
- క్వాంటమ్ వ్యాలీ కేంద్రంగా అమరావతి
- తిరుపతి స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో సిఎం చంద్రబాబు



తిరుపతి,జూలై19(పద్మక్రాంతి):

రాష్ట్రాభివృద్ధికి ఒక్కో నెల ఒక్కో కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రం బాగుండాలంటే అందరూ స్వచ్ఛత పాటించాలని సీఎం పిలుపునిచ్చారు. ఏపీ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే ముందుగా స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా మార్చాలని అన్నారు. జాతీయ స్థాయిలో ఏపీకి 5 స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. తిరుపతిలో నిర్వహించిన తిరుపతిలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర ప్రజా వేదిక కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. తాను తిరుపతిలో చదువుకుంటూనే ఎమ్మెల్యేగా ఎదిగానని, అంచెలంచెలుగా ఎదిగి నాలుగోసారి సీఎం అయ్యానని ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీని నిర్మించి.. ఏఐని అభివృద్ధి చేస్తామని అన్నారు. క్వాంటమ్ వ్యాలీకి చిరునామాగా అమరావతి మారుతుంది. ప్రఖ్యాత విద్యా సంస్థలు తిరుపతిలో ఏర్పాటు- చేశాం. విద్యుత్ ఉత్పత్తి కోసం గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ తీసుకురాబోతున్నాం. కాలుష్యం లేకుండా గ్రీన్ హైడ్రోజన్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయొచ్చు. వాతావరణ సమాచారం ముందుగా తెలిసేలా యాప్ తీసుకొస్తున్నాం. ఆగస్టు 15 నాటికి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 ప్రభుత్వ సర్వీసులు అందిస్తామని వివరించారు. నేర చరిత్ర కలిగిన నేతలు రాజకీయాల్లోకి వచ్చారు. ఇంట్లో చెత్తను ఊడ్చినట్లు.. నేరచరిత్ర ఉన్న నేతలను ఊడ్చేయాలి. గత పాలకులు ప్రజల ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయ లేదు. ప్రజల భూములను లాక్కొనేందుకు యత్నించారు. మేం వచ్చాక ఫ్యాక్షనిజం, ముఠా కలహాలు, మతకలహాలు నివారించాం. నేరస్థుల గుండెల్లో నిద్ర పోతాం. వివేకానందరెడ్డి హత్య జరిగిన రోజే నాపై అసత్య ప్రచారం చేశారు. వైకాపా పాలనలో ఎవరికైనా స్వేచ్ఛ ఉండేనా అని చంద్రబాబు ప్రశ్నించారు. ముందుగా కార్యక్రమంలో పాల్గొని స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఏర్పాటు- చేసిన స్టాల్స్ పరిశీలించారు. ప్లాస్టిక్ ఎక్కువగా వాడితే క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఎంతో ప్రమాదకరమని చంద్రబాబు చెపా-్పరు. 120 మైక్రాన్ ఉన్న కవర్లను పూర్తిగా నిలిపేద్దామన్నారు. క్లాత్ బ్యాగ్ వెండింగ్ యంత్రాలను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పిన సీఎం.. ప్రపంచంలో ఏ వస్తువు నిరుపయోగం కాదని.. నిరుపయోగంగా ఉన్న వస్తువు నుంచి సంపద సృష్టించవచ్చని తెలిపారు. ప్రగతి పథంలో ముందుకెళ్తున్న మన రాష్ట్రానికి ఇప్పుడు నేర, హత్యా రాజకీయాలు చేసేవాళ్లు అవసరమా? అని సీఎం ప్రశ్నించారు. ఏపీలో పేరుకుపోయిన చెత్తను అక్టోబర్‌లోగా శుభ్రం చేస్తామన్న చంద్రబాబు.. ఏపీ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌గా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ బాగుండా లంటే అందరూ స్వచ్ఛత పాటించాలని, ఆగస్టు నెలలోగా సచివాలయంలో ప్లాస్టిక్ పూర్తిగా నిషేధమని చంద్రబాబు తెలిపారు. డిసెంబర్‌లోగా ప్రభుత్వ ఆఫీసుల్లోనూ ప్లాస్టిక్ నిషేధం జరుగుతుందని చెప్పారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ నిర్మించి.. ఆఐని అభివృద్ధి చేస్తామని, క్వాంటమ్ వ్యాలీకి చిరునామాగా అమరావతి మారుతుందని చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు ఐటీ-కి ప్రాధాన్యం.. ఇప్పుడు క్యాంటమ్ వ్యాలీకి ప్రాధాన్యం ఉందని చంద్రబాబు అన్నారు. జీవితంలో ఎప్పుడూ హత్యా రాజకీయాలు లేవు. నక్సలిజం, ఫ్యాక్షన్, మతకలహాలపై పోరాడాను. నక్సలైట్లు- నన్ను చంపాలని చూస్తే వేంకటేశ్వ-రస్వామి కాపాడారు. గత ఐదేళ్లు ప్రజలకు స్వేచ్ఛ లేదు. హత్యా రాజకీయాలు చేయాలని చూస్తే ఎవరినీ వదిలిపెట్టను. నేరస్థుల గుండెల్లో నిద్రపోతా. వైసీపీ నేతలు వివేకా హత్యను గుండెపోటుగా చిత్రీకరించారు. నారాసుర రక్తచరిత్ర అని నాపై వివేకా హత్య నింద వేశారు. మామిడి రైతులకు టన్నుకు రూ.12వేలు ఇచ్చి ఆదుకుంటే, రోడ్డుపై మామిడి కాయలు పారబోసి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల రాజకీయం చేశారని దుయ్యబట్టారు.

మొదటి పేజీ తరువాయి

## హైకోర్టు సిజెగా జస్టిస్ ఆపరేశ్ కుమార్ ప్రమాణం

కుమార్ సింగ్ 1965 జులై 7న జన్మించారు. ఆయన ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్‌ఎల్ బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు ఉత్తర ప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా పని చేశారు. 2001 లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012 జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ- ఎగ్జిక్యూటివ్ చైర్మన్ గా 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. 2023 ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు సీజేగా పదోన్నది పొందగా తాజాగా ఆయనను తెలంగాణ హైకోర్టుకు సీజేగా నియమిస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. ఈ సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.

## భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

ఇప్పటికే జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్, హైడ్రా కమిషనర్, పోలీస్ కమిషనర్, వాటర్ వర్క్, ఇతర అధికారులను అప్రమత్తం చేసినట్లు- చెప్పారు. సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 25 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జాప్యం లేకుండా త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## నగరంలోని కాలుష్యకారక పరిశ్రమల తరలింపు

సభ్యులైన ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావులు పాల్గొన్నారు. పరిశ్రమల తరలింపునకు సంబంధించి విధి విధానాలు, తరలింపు కేలండర్ ను రూపొందించాలని, తరలింపు ప్రక్రియకు తుది గడువును ఖరారు చేయాలని సబ్ కమిటీ- సభ్యులు అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఉన్న రాజీవ్ స్వగృహ పథకం కింద వివిధ దశల్లో ఉన్న ఇల్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఉన్న ఖాళీ స్థలాల విక్రయాలకు సంబంధించి సమావేశంలో సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో కొనసాగే బహిరంగ వేలం ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సబ్ కమిటీ- సభ్యులు సూచించారు.
సామాన్యులు, మధ్య తరగతి వర్గాలకు ఇల్లు అందుబాటులో ఉండేలా హౌసింగ్ బోర్డు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. గత నెల రోజుల వ్యవధిలో వివిధ శాఖల ఆదాయాల పెరుగుదలపై ఆయా శాఖలో ఉన్న అధికారులు సమావేశంలో నివేదిక సమర్పించారు. కమర్షియల్ టాక్స్ శాఖలో 1.8 శాతం, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖలో 3.6 శాతం, గనుల శాఖలో 7శాతం ఆదాయం పెరుగుదల ఉన్నట్టు- అధికారులు మంత్రులకు నివేదించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్ సుల్తానియా, పరిశ్రమల శాఖ స్పెషల్ సిఎస్ సంజయ్ కుమార్, గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, మెట్రోపాలిటన్ ఏరియా నగర అభివృద్ధి శాఖ సెక్రటరీ,ఇలంబర్తి, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్, గనుల శాఖ కమిషనర్ శశాంక, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, టిజిటిడిసి మేనేజింగ్ డైరెక్టర్ వల్లూరు క్రాంతి, డిప్యూటీ- సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై దుమారం

సంఘాలు ధ్వజమెత్తాయి. ఇదిలా ఉంటే మీడియా కథనాలను అమెరికా దర్యాప్తు సంస్థ ఎన్‌టీఎస్‌బీ కూడా తీవ్రంగా ఖండించింది. ఊహాజనిత కథనాలు ప్రసారం చేస్తున్నారంటూ కొట్టిపారేసింది. ఈ నేపథ్యంలో పైలట్ సంఘాలు మండిపడుతున్నాయి. అంతర్జాతీయ మీడియా క్షమాపణ చెప్పాలని యూనియన్లు కోరారు. ఈ మేరకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు లీగల్ నోటీసు జారీ చేసింది. కాక్‌పిట్ వాయిస్ రికార్డింగ్‌లో.. పైలట్‌ల్లో ఒకరు మరొకరిని ఎందుకు కట్-ఆఫ్ చేశావని అడుగుతున్నట్లు వినబడింది. మరొక పైలట్ తాను అలా చేయలేదని ప్రతిస్పందించాడు అని ప్రాథమిక నివేదిక తెలిపింది. అయితే విమానంలో 11ఏ దగ్గర కూర్చున్న ప్రయాణీకుడు విశ్వాష్‌కుమార్ రమేష్ ప్రాణాలతో బయటపడ్డాడు. అతడు దర్యాప్తు అధికారులతో మాట్లాడుతూ.. విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే పెద్ద శబ్దం రావడంతో ఆగిపోయిందని చెప్పాడు. ఆకుపచ్చ, తెలుపు లైట్లు- మిణుకుమిణుకుమంటున్నాయని పేర్కొన్నాడు. క్రాష్ కాకుండా చూసేందుకు పైలట్లు- తీవ్ర ప్రయత్నాలు చేసినట్లు-గా రమేష్ తెలిపాడు. కానీ అంతలోనే కూలిపోయిందని చెప్పాడు. ఇక విమానం కూలిపోక ముందు కేవలం 625 అడుగుల ఎత్తులోనే ఉంది. అదే 3,600-4,900 అడుగుల ఎత్తులో ఉంటే మాత్రం విమానం ప్రమాదానికి గురి కాకుండా నియంత్రించొచ్చు. అందువల్లే పైలట్లకు సాధ్యం కాలేదు. జూన్ 12న అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఎయిరిండియా విమానం లండన్‌కు బయల్దేరింది. టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే విమానం సమీపంలోని హాస్టల్‌పై కూలిపోయింది. ఒక్కరు మినహా 241 మంది చనిపోయారు.హాస్టల్‌లో మెడికోలు కూడా చనిపోయారు. ఇలా మొత్తం 271 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాలకు ఎయిరిండియా రూ.కోటి పరిహారం అందించింది.

## మన సంస్కృతిని కాపాడుకోవాలి

- తెలుగు వర్సిటీ ప్రతిభా పురస్కారాల్లో మంత్రి వివేక్

హైదరాబాద్,జూలై19(పద్మక్రాంతి):



మన సంస్కృతిని ను కాపాడుకోవాలని.. కల్చర్ బాగుంటేనే మంచి ఆలోచనలతో ముందుకు వెళ్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్శిటీలో 2024 ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి వివేక్ ముఖ్య అతిథిగా హాజరై.. విజేతలకు అవార్డులు ప్రదానం చేశారు.
మొత్తం 12 రంగాల్లో విశేషమైన సేవలు అందించిన వారికి అవార్డులు అందజేసిన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు యూనివర్సిటీ వాళ్ళు చాలా చిన్న విషయాలను గుర్తించి అవార్డులు ఇవ్వడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. మేం వీ6 ఛానెల్ పెట్టినప్పుడు ఛానెల్ లోగో ఏది పెట్టాలని చాలా ఆలోచన చేశామని.. ఎందుకంటే ఆకర్షణీయమైన లోగో ఉంటే పబ్లిక్‌తో మంచి కనెక్టవిటీ- ఏర్పడుతుందని అన్నారు. అందుకే సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీకి మంచి లోగో తయారు చేసినందుకు లక్క నరేందర్‌కు అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. తాను ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చదువుకున్నప్పటికీ.. రాజకీయాల వల్ల తెలుగుతో అనుబంధం పెరిగిందని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వాళ్ళను ఏకం చేయడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు మంత్రి వివేక్.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## సమాజ హితం కోసమే పోలీసు వ్యవస్థ...

నో బ్యాగ్ డే సందర్భంగా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్..





పాపన్నపేట,జులై 19.(పద్మక్రాంతి)

పోలీసు వ్యవస్థ అనేది సమాజం హితం కోసం పనిచేస్తుందని పాపన్నపేట ఎస్సై సారా శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం నో బ్యాగ్ డే పురస్కరించుకొని పాపన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు స్థానిక పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎస్ఐ తో పాటు పోలీస్ సిబ్బంది సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎస్సై శ్రీనివాస్ గౌడ్ పోలీస్ స్టేషన్ కు సంబంధించిన అన్ని విభాగాల గురించి, వారి విధుల గురించి వివరించారు. పిర్యాదుదారులు వస్తే ఎలా వ్యవహరిస్తారు , ఎస్సై విధులు ఎన్ని రకాలుగా ఉంటాయి ,పోలీస్ వ్యవస్థ సమాజం కోసం ఎలా పని చేస్తుంది తదితర విషయాల గురించే కాకుండా సైబర్ నేరాల నుండి ఎలా రక్షించు కోవాలి, రోడ్డు ప్రమాదాల పాడిన పడకుండా ఏలాంటి జాగ్రత్తలు పాటించాలి తదితర విషయాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా అర్థమయ్యే రీతిలో వివరించారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం వెంకటేశం ఉపాధ్యాయులు , అంజా గౌడ్ , ప్రవీణ్, భట్టు నాగరాజు ,నింగప్ప ,మోహన్ రావు ,రమేష్ , శ్రీహరి , శ్రవణ్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికై జులై 23న విద్యాసంస్థల బంద్

- (పాఠశాలలు - జూనియర్ కళాశాలలు బంద్)
- పోలేబోయిన కిరణ్ పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు

నాగారం జులై 19 తుంగతుర్తి (పద్మక్రాంతి ప్రతినిధి) :



తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు జూలై 23న ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, జూనియర్ కళాశాల విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని, విద్యార్థులు, విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని పిలుపునిచ్చారు. పసునూరు మోడల్ స్కూల్ వద్ద పిడిఎస్ యు విద్యార్థుల సమావేశం అనంతరం పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ మాట్లాడుతూ, విద్యారంగ పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో పెనం లోంచి పొయ్యిలో పడ్డ చందంగా మారిందని ఎద్దేవా చేశారు. అనేక త్యాగాలతో సాధించుకున్న రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఉన్నత విద్య భారంగా మారిందని పేర్కొన్నారు. ఒకవైపు ప్రభుత్వ బడులలో సౌకర్యాల లేమి, మరోవైపు ప్రైవేటు విద్యాసంస్థల విచ్చలవిడి ఫీజుల దోపిడీతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల పాఠ్యపుస్తకాలను పూర్తిస్థాయిలో అందించాలని, బట్టలు, చెప్పులు, ప్లేట్లు, గ్లాసులు, నోట్ బుక్స్ వెంటనే అందించాలని, శిథిలావస్థకు చేరిన బిల్డింగులను తొలగించి నూతన భవనాలను నిర్మించాలని, అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని, అధ్యాపక, ఉపాధ్యాయ, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికమైన ఆహారం అందించాలని డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, అనుమతి లేని ప్రైవేట్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల రూపాయల రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను తక్షణమే విడుదల చేయాలని పేర్కొన్నారు. విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలని డిమాండ్ చేశారు. 23న రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు చేపట్టిన పాఠశాలలు ఇంటర్ కళాశాల బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో పి. డి. ఎస్. యు మండలం అధ్యక్షకార్యదర్శి లు కొల్లూరి గణేష్, జె శివ, దగ్గుల సాత్విక్, రామ్ చరణ్ మహేష్, మధు, గౌతమ్, క్రాంతి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ ప్రజలకు "బోనాల పండుగ" శుభాకాంక్షలు

### -మాజీ కో-ఆప్షన్ సభ్యులు,నజియా జావేద్ ఖాన్

మేడిపల్లి,పద్మక్రాంతి:



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో "బోనాల పండుగ"ను పురస్కరించుకొని మాజీ కో-ఆప్షన్ సభ్యులు నజియా జావేద్ ఖాన్ పీర్జాదిగూడ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. హిందూ బంధువులందరూ కుటుంబ సమేతంగా ఆనందోత్సాహాల మధ్య భక్తి శ్రద్ధలతో బోనాల పండుగను జరుపుకోవాలని,రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించాలని అన్నారు.

## భవిష్యత్తు తరంలో రాణిస్తున్న వారంతా పాఠశాలలో ఓనమాలు నేర్చుకున్నవారే.

- తుక్కుగూడ శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా ఇన్వెస్టిచర్ సెర్మనీ.
- శ్లోక విద్యా సంస్థల చైర్మన్ బిట్ల శ్రీనివాస రెడ్డి.
- ఎన్నికల ప్రక్రియ ద్వారా విద్యార్థి కౌన్సిల్ నియామకం.

మహేశ్వరం, జూలై 19 (పద్మక్రాంతి ప్రతినిధి):



భవిష్యత్తుతరంలో రాణిస్తున్న వారంతా పాఠశాలలో ఓనమాలు నేర్చుకున్నవారేనని, ప్రజా ప్రతినిధులుగా,ఉన్నత ఉద్యోగాలలో రాణిస్తున్నారని శ్లోక విద్యా సంస్థల చైర్మన్ బిట్ల శ్రీనివాస రెడ్డి అన్నారు. మహేశ్వరం మండల పరిధిలోని తుక్కుగూడ మున్సిపల్ కేంద్రంలో 2025 లో కొత్తగా ప్రారంభమైన శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్లో ఇన్వెస్టిచర్ సెర్మనీ వేడుకలు ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్కూల్లో ఎన్నికల ప్రక్రియ ద్వారా విద్యార్థి కౌన్సిల్ను ఎన్నుకొని విద్యార్థులను కౌన్సిల్ నాయకులుగా లీడర్స్గా నియమించి వారితో ప్రమాణ స్వీకారం జరిపించామని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చింతల మనీష్ తెలిపారు. ఎన్నికైన కౌన్సిల్ సభ్యులకు చైర్మన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తో పాటు డైరెక్టర్ తేలుకుంట్ల శ్రీనివాస రెడ్డి బ్యాడ్జ్లను ప్రదానం చేశారు. ఎన్నికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ సుమోనా సింగ్ ప్రమాణం చేయించి బాధ్యతలను వివరించారు. ఇన్వెస్టిచర్ సెర్మనీ వేడుకలు ఎంతో ఉత్సాహంగా కొనసాగిన కార్యక్రమంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఫాతిమా షబ్నం, చీఫ్ మేనేజింగ్ ఆఫీసర్ సనర్ అరుణ్ కుమార్ లు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సారు.. జరా ఇటువైపు చూడు..

వెల్దండ, జులై 19, (పద్మక్రాంతి)



వెల్దండ మండలం పరిధిలోని ఉమ్మడి చెరుకూరు గ్రామపంచాయతీ నుండి గానుగట్ తండా వెళ్లే రోడ్డు సమీపంలో వాగుపై ఉన్న పురాతనమైన బ్రిడ్జి ప్రస్తుతం ప్రమాదకరంగా మారింది. రాత్రి వేళలో ఇటు వైపు వస్తున్న వాహనదారులకు వాగులో పడిపోయే పరిస్థితి ఉన్నందున. ఇక్కడ ప్రజలు బ్రిడ్జికి ఇరువైపులా గోడ నిర్మించి ప్రమాదం నుండి కాపాడాలని ప్రజల కోరుతున్నారు. రాత్రి వేళల్లో మద్యం సేవించిన వారు ఇటువైపు రావాలంటేనే భయ-భ్రాంతులకు గురవుతున్నట్లు ఇక్కడ ప్రజలు తెలిపారు. సారు జరా ఇటువైపు చూడు అంటూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఇక్కడ ప్రజలు కోరారు. వెంటనే బ్రిడ్జిపై ఇరువైపులా గోడ నిర్మించి ప్రమాదాల నుండి రక్షించాలని వేడుకుంటున్నారు.

## నిర్మాణాలకు మున్సిపల్ నుంచి అనుమతులు తప్పనిసరి

- నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- అనుమతి లేని నిర్మాణాలను కూల్చి వేస్తాం
- చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం

పద్మక్రాంతి జూలై 19 (చేవేళ్ల, ప్రతినిధి):



చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణాలకు మున్సిపాలీటి నుంచి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, మున్సిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే వాటిని కూల్చి వేస్తామని చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం హెచ్చరించారు.చేవెళ్ల పట్టణము 12 గ్రామపంచాయతీల విలీనంతో గత ఆరు నెలల క్రితం మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత పట్టణంలో నివసించే వారంతా వారి పనులు ప్రభుత్వ నిబంధనలకు అనుకూలంగా చేసుకోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.మున్సిపాలిటీలోని రెవెన్యూ మరియు టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి ఆయన కమలా నగర్, టీచర్స్ కాలనీ యందు వివిధ సమస్యలపై పర్యటించగా చాలా అక్రమ నిర్మాణాలు దృష్టికి వచ్చాయి. అందులో ఏ ఒక్కటి కూడా మున్సిపాలిటీ నుండి భవన నిర్మాణ అనుమతులు పొందకుండానే మరియు ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుము చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నరన్నారు.ఈ విషయంలో వారిని ప్రశ్నిస్తే చాలా సింపుల్ గా సమాధానం చెబుతున్నరని ఆయన తెలిపారు.ఇందులో వివిధ వృత్తి వ్యాపారులే కాకుండా ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఉండటం శోచనీయమన్నారు. అలాగే గతంలో నిర్మించిన గృహాలకు కూడా ఇంటి నంబర్లు లేకుండా అసెస్మెంట్లు చేయకుండా ఆస్తి పన్ను చెల్లించకుండా ఉన్న గృహాలు కూడా మా దృష్టికి వచ్చాయన్నారు. పురాతన చిన్న ఇండ్లు కూల్చి బహుళ అంతస్తుల భవనాలు నిర్మించుకున్న వాటికి కూడా ఆస్తి పన్ను రివిజన్ చేయకపోవడం వల్ల మున్సిపాలిటీ ఆదాయానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు.పట్టణంలోని వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణదారులు కూడా ఎలాంటి లైసెన్స్ పొందకుండా దానికి చెల్లించాల్సిన రుసుము చెల్లించకుండా బిజినెస్ లు నడుపుతున్నారన్నారు. కావున పట్టణంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టాలన్న తప్పక అనుమతి తీసుకున్న తర్వాతనే నిర్మాణపు పనులు మొదలుపెట్టాలని ఆయన తెలియజేశారు.అలా కాకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టి మున్సిపాలిటీకి ఆర్థిక నష్టానికి పాల్పడే ఎలాంటి ప్రయత్నాలు చేసినా వాటిపై కఠిన చర్యలు తీసుకొని అట్టి అక్రమ నిర్మాణాలు తప్పక కూల్చివేస్తామని ఆయన హెచ్చరించారు. దీనివల్ల యజమానులు నష్టపోవాల్సి వస్తుందని దీన్ని గమనించాలని ఆయన తెలియజేస్తున్నారు. చిరు వ్యాపారాల నుండి మొదలుకొని ప్రతి వ్యాపార సంస్థ వారు కూడా తప్పక లైసెన్సులు తీసుకోవాలన్నారు. కొత్తగా నిర్మించిన ఇంటికి పాత ఇంటి పన్ను ఉండినచో వారు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇంటి పన్ను రివిజన్ చేసుకొని ప్రభుత్వానికి చెల్లించాల్సిన అన్ని రకాల ఆదాయాలకు నష్టం వాటిల్లకుండా పట్టణ ప్రజలు, ప్రముఖులు సహకరించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడడాలని ఆయన కోరారు.

## నేడు శ్రీశ్రీశ్రీ ఖిల్లా మైసమ్మ దేవాలయం బోనాల ఉత్సవాలు.

అమ్మవారికి పట్టు వస్త్రాలు అందించనున్న మంత్రి సీతక్క.

మహేశ్వరం, జూలై 19,(పద్మక్రాంతి ప్రతినిధి):



నియోజకవర్గంలోని ఆర్. కే,పురం డివిజన్ పరిధిలోని శ్రీ ఖిల్లా మైసమ్మ దేవాలయంలో ఆదివారం ఘనంగా జరుగనున్నాయని టిపిసిసి సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం తరుపున అమ్మవారికి పట్టు వస్త్రాలు అందించడానికి తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా పారిశుధ్యం, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) హాజరవుతుందన్నారు. ఈఉత్సవాలకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యూఐ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు భక్తులు సకాలంలో విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులుకాగలరని ఆయన కోరారు.

## కాంగ్రెస్ పాలన తేడా మాటలు కాదు. పనులతో చూపిస్తాం.

- జడ్చర్లలో రూ.1.35 కోట్లతో శాశ్వత మౌలిక వసతుల నిర్మాణ పనులు ప్రారంభం.
- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.

పద్మక్రాంతి, జూలై 19, ఉమ్మడి మహబూబ్ న గర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :



జడ్చర్ల అభివృద్ధి మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. శనివారం నాడు జడ్చర్ల మున్సిపాలిటీ 14వ వార్డులోని త్రిశూల్ నగర్ లో రూ.1.35 కోట్లు విలువైన అభివృద్ధి పనులకు అయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈపనుల్లో రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, పారిశుద్ధ్య వసతులు వంటి మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీలు అభివృద్ధి కుదేలయ్యాయన్నారు. మున్సిపాలిటికి రావాల్సిన రూ.30 కోట్ల నిధులు మహబూబ్నగర్కు మళ్లించడాన్ని మర్చిపోలేమని అన్నారు. అంతేకాక, విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో జడ్చర్లకు ఒక్క సబ్స్టేషన్ కూడా మంజూరు చేయలేదని మాజీ ఎమ్మెల్యేపై తీవ్రంగా స్పందించారు. ఇరిగేషన్, మున్సిపాలిటీ అనువతులు లేకుండానే 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం అనాగరిక నిర్ణయమని విమర్శించారు. తాను ముఖ్యమంత్రితో మాట్లాడి జడ్చర్లకు నిధులు తెచ్చానని, నాయకత్వం అనేది మాటల్లో కాదు చేతల్లో చూపించాలని. అభివృద్ధి చేసేది మేమే" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ తంగేళ్ల జ్యోతి, మున్సిపల్ చైర్మన్ శ్రీమతి కోనేటి పుష్పలత, కౌన్సిలర్లు, మార్కెట్ డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో ముగ్గురు అరెస్ట్

- షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీ నారాయణ
- నిందితులు రిమాండ్ కు తరలింపు
- కాంగ్రెస్ నాయకుడు చిలకమర్రి రవీందర్ రెడ్డి కేసు

షాద్ నగర్, జులై 19 (పద్మక్రాంతి ప్రతినిధి):

షాద్ నగర్ కాంగ్రెస్ నాయకులు చిలకమర్రి రవీందర్ రెడ్డి పై జరిగిన అత్యాయత్నం కేసులో పోలీసులు ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) ఎస్. లక్ష్మీనారాయణ తెలిపారు. ఫరూక్ నగర్ మండలం చిలకమర్రి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు రవీందర్ రెడ్డి పై అదే గ్రామానికి చెందిన బాల్ రెడ్డి, అతని కుమారులు హరికృష్ణ రెడ్డి, శివకృష్ణారెడ్డి అలియాస్ కోటిలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు తెలిపారు. గ్రామంలో ఇటీవలే రవీందర్ రెడ్డితో ఘర్షణ పడగా అతను వారిపై ఫిర్యాదు చేయగా పోలీసులు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆ మరుసటి రోజు గ్రామంలో బోనాలు ఉండడంతో రవీందర్ రెడ్డి గ్రామానికి వచ్చిన సందర్భంగా అప్పటికే అతనిపై కక్ష పెంచుకున్న శివకృష్ణారెడ్డి అలియాస్ కోటి బ్లేడుతో రవీందర్ రెడ్డి గొంతును కోశాడు. నిందితులు ముగ్గురు తండ్రి కొడుకులని ఏసిపి తెలిపారు. దీనిపై బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించినట్లు ఎసిపి లక్ష్మీనారాయణ తెలిపారు. తదుపరి విచారణ ఇంకా కొనసాగుతుందని ఏసీపీ తెలిపారు.



షాద్ నగర్ ఏసిపి ఎస్ లక్ష్మీ నారాయణ

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## జ్ఞాన సరస్వతి ఆలయానికి ప్రభాత్ కిరణ్ మొదటి నెల జీతం సమర్పణ

.కొలువుల కల్పవల్లిగా విల్లాసిల్లుతున్న చదువుల తల్లికి నీరాజనం



పద్మక్రాంతి, జులై 19,(యాచారం ):

మండల పరిధిలోని నంది వనపర్తి జ్ఞాన సరస్వతి ఆలయానికి నజ్దిక్ సింగారం వాస్తవ్యులు చింతపల్లి మంజుల రాంరెడ్డి కుమారుడు ప్రభాత్ కిరణ్ ఇన్ఫోసిస్ లో ఉద్యోగం సాధించిన సందర్భంగా శనివారం కుటుంబ సమేతంగా జ్ఞాన సరస్వతి ఆలయాన్ని దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తన మొదటి జీతం రూ.68వేలు అమ్మవారికి సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..కోరిన కోరికలు తీర్చే జ్ఞాన సరస్వతి అమ్మవారికి బీటెక్ పూర్తవగానే అమ్మవారికి మొక్కులు మొక్కానని అమ్మవారి అనుగ్రహంతో ఉద్యోగం లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. సంకల్పంతో పాటు చిత్తశుద్ధి, కష్టపడే తత్వం చదువుల తల్లి అనుగ్రహం ఉంటేనే ఉత్తమమైన ఉద్యోగం లభిస్తుందని వారు ప్రగాఢంగా నమ్ముతున్నట్లు తెలిపారు. అనంతరం జ్ఞాన సంస్వతి సంస్థాన్ తరపున శుభాభినందనలు తెలుపుతూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కీర్తి మంతుడు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు సదా వెంకట్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మేడిపల్లి రాఘవేందర్ శర్మ, నిఖిల్ కుమార్ రెడ్డి, రుద్రమ్మ, రవీందర్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ చేసిన తహశీల్దార్ హరికిశోర్ శర్మ



నాగారం, జూలై 19 తుంగతుర్తి (పద్మక్రాంతి ప్రతినిధి):

నాగారం మండల తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో తహశీల్దార్ హరికిశోర్ శర్మ ఆధ్వర్యంలో నూతన రేషన్ కార్డుల లబ్దిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ షఫీ, వివిధ గ్రామాల రాజకీయ నాయకులు డీలర్లు రేషన్ కార్డు లబ్దిదారులు, కార్యాలయ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల తనిఖీ

- జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీధర్ రెడ్డి

నాగారం, జూలై 19 తుంగతుర్తి (పద్మక్రాంతి ప్రతినిధి):



నాగారం బంగ్లా లో ఎఆర్ఎస్ కే ఎరువుల విక్రయ కేంద్రాన్ని డీఏవో జి శ్రీధర్ రెడ్డి తనిఖీ చేశారు.డీలర్ స్టాక్ రిజిస్టర్ ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. యూరియా ఎరువులు ఎం.ఆర్.పి ధరకు మాత్రమే విక్రయించాలి అని ఆదేశించారు. మన జిల్లాలో ప్రస్తుతం యూరియా ఎరువుల కొరత లేదు కావున రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ తనిఖీలో ఏడీఏ రమేష్ బాబు, ఏవో కృష్ణ కాంత్, డీలర్ ఉపేంద్ర, మల్లయ్య ఉన్నారు.

## అభయాంజనేయ సన్నిధిలో అరకొర వసతులు.

- పట్టించుకోని అధికారులు, భక్తుల మండిపాటు.




ఊరుకొండ, జూలై 19, (పద్మక్రాంతి):

తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో ఒకటైన నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ అభయాంజనేయ స్వామి సన్నిధిలో భక్తులకు కనీస సౌకర్యాలు లేక భక్తులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ఆలయ ఆవరణలో తాగునీటి వసతి, మరుగుదొడ్లు, స్నానపు గదులు, సక్రమంగా లేక సుదూర ప్రాంతాల నుండి వస్తున్న భక్తులు వసతులు కల్పించాల్సిన దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఎన్నిసార్లు ప్రాధేయపడిన ఆలయ అధికారులు పట్టించుకోవడం లేదని భక్తులు విమర్శిస్తున్నారు. ఆలయంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని దాతలు ముందుకు వచ్చిన ఆలయ అధికారులు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఆలయ పరిసరంలో ఉన్న వాటర్ ట్యాంక్ లో నాచు పేరుకొని దుర్వాసన వస్తుందని, ట్యాంక్ ని శుభ్రపరిచి, పరిశుభ్రమైన నీటిని అందించాలని భక్తులు కోరుతున్నారు. ప్రతి శనివారం భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతాలు, వాహన పూజలు నిర్వహిస్తూ ఉంటారు కానీ సరైన వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఆలయం లోపలి భాగంలో గుడి చుట్టూ షెడ్లు వేసినట్లయితే శ్రావణమాసంలో దీపారాధన చేసే భక్తులకు వర్షంతో ఇబ్బంది లేకుండా ఉంటుందని భక్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఆలయ కమిటీ చైర్మన్, ఈవో స్పందించి భక్తుల కనీస అవసరాలను తీర్చాలని మండల ప్రజలు, భక్తులు కోరుకుంటున్నారు.

## ప్రజలకు పథకాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందంజ.....

- మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు



పాపన్నపేట. జూలై. 19 (పద్మక్రాంతి)

పాపన్నపేట... గత ప్రభుత్వాలు ప్రజలను పట్టించుకున్న పాపన్న పోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రేషన్ కార్డుల ప్రక్రియ వేగవంతమైందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఉన్నారు.. శనివారం నాడు మండల పరిధిలోని అరికెల గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.. తమ్మయ పల్లి. రాజ్యు తండా , డాక్య తాండ. చెందిన 120 మందికి నూతన రేషన్ కార్డులు అందజేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ గత పదేండ్ల టిఆర్ఎస్ పాలనలో ఒక రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు... కాంగ్రెస్ ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులతో పాటు. ఇందిరమ్మ ఇండ్లు. సన్న బియ్యం. ఉచిత కరెంటు ఇలా ప్రతి ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుతున్నాయన్నారు.. అర్హులైనా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామన్నారు... బోనాల పండుగ అనంతరం ప్రతి గ్రామంలో రేషన్ కార్డుల పంపిణీ ఉంటుందన్నారు.. కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి. ప్రశాంత్ రెడ్డి. గోవింద నాయక్. డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్. అప్ప ఆకుల శ్రీనివాస్. విట్టల్. నరేందర్ గౌడ్ జనార్ధన్ రెడ్డి. డీలర్ శ్రీనివాస్. . విక్కీ. రామ్ రెడ్డి. హరి సింగ్. తదితరులు పాల్గొన్నారు..

## ఏటీఎంలో డబ్బులు పోగొట్టుకున్న బిహార్ వ్యక్తి.

గంట వ్యవధిలో డబ్బులు రికవరీ చేసి అందజేసిన గద్వాల పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్.




పద్మక్రాంతి, జులై 19, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :

గద్వాల పట్టణ కేంద్రంలోని రిజిస్టర్ ఆఫీస్ సమీపంలోని ఎస్బిఐ ఏటీఎంలో బీహార్ కు చెందిన వ్యక్తి వినోద్ ఖని ఏటీఎం మిషన్లో 8000 జమ చేసి వెళ్లాడు. కానీ ఏటీఎం మిషన్ లో వేసిన అమౌంట్ రిటర్న్ వచ్చిన సంగతిబీహార్ కు చెందిన వ్యక్తి చూసుకోలేదు. ఆ డబ్బులు అతను ఖాతాలో పడకపోవడంతో వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వెంటనే గద్వాల పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్ ఏటీఎం సీసీ కెమెరా, గద్వాల పట్టణ కేంద్రాలలో అమర్చినటువంటి ఏటీఎంల ముందు ఉన్న సీసీ కెమెరాల ద్వారా అసలు విషయాన్ని పరిశీలించారు. బీహార్ కు చెందిన వ్యక్తి 8000 వేలు డబ్బులు ఏటీఎం మిషన్ లో వేసి వెళ్ళాడు కానీ అవి ఏటీఎం మిషన్ లో జమ కాకపోవడం, వెనకాల ఉన్న వ్యక్తి అట్టి డబ్బులు తీసుకెళ్లడం ఇదంతా సీసీ కెమెరాల ద్వారా పట్టణ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ గంట వ్యవధిలో కనుక్కుని డబ్బులు తీసుకున్న వ్యక్తిని పట్టుకున్నారు. దీంతో రూ. 8000 లను బీహార్ కు చెందిన వ్యక్తి వినోద్ ఖానీ కు ఎస్సై అందజేశారు. పోగొట్టుకున్న డబ్బును అందించినందుకు పట్టణ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు వెంటనే డబ్బులు రికవరీ చేసిన ఎస్ఐ కళ్యాణ్ కుమార్ కు సిబ్బంది చందు, కిరణ్ కుమార్ అభినందనలు తెలిపారు.

## వెలుగమ్ముల ప్రాథమిక పాఠశాలకు చార్జబుల్ వైర్లెస్ మౌత్ పీస్ స్పీకర్ అందజేత.




పద్మక్రాంతి, జులై 19, మిడ్జిల్:

మండలం పరిధిలోని వెలుగొమ్ముల గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం స్థానికుడు కీ.శే. ఏన్నం నారాయణ గుప్తా జ్ఞాపకార్థంగా ఆయన కుమారులు ఎన్నం మోహన్ బాబు, లావణ్య, ఎన్నం మహేష్ కుమార్, కళ్యాణి ల, ఆద్వర్యంలో చిన్న కుమారుడు కోడలు రాఘవేందర్ తులసీలు వారి చిన్న కుమార్తె కీర్తన 7వ జన్మదిన సందర్భంగా చార్జబుల్ వైర్లెస్ మౌత్ పీస్ స్పీకర్ ను అందజేశారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులు , గ్రామస్తుల సమక్షంలో కీర్తన జన్మదిన వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు పెన్నులు పెన్సిల్లు అందజేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నెహమ్యా, ఉపాధ్యాయులు రమేష్, విజయ్ కుమార్, రేవతి, గ్రామ నాయకులు మాట్లాడుతూ.. ఏన్నం నారాయణ గుప్తా జ్ఞాపకార్థంగా పాఠశాలకు వైర్లెస్ స్పీకర్ ను అందజేయడం చాలా గర్వించదగ్గ విషయమని అన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి పాఠశాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. వీరిని స్పూర్తిగా తీసుకొని గ్రామంలోని అందరూ సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఈఓ రంగారెడ్డి, సత్యం గుప్తా, మధునాకర్ రెడ్డి, మాధవరెడ్డి, లక్ష్మారెడ్డి, గడ్డం కృష్ణయ్య, దత్తాత్రేయులు, భీర్ల సత్యనారాయణ, సత్యనారాయణ గౌడ్, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విలువైన భూమిని మార్కెట్ యార్డుకి అందజేసిన కోదండ రెడ్డి



పద్మక్రాంతి, జులై 19,(యాచారం ):

వ్యవసాయం అంటే ప్రాణం రైతు అంటే అభిమానం రైతు సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ (మాజీ ఎమ్మెల్యే) ముదిరెడ్డి కోదండ రెడ్డి 2000 గజాల స్థలం సుమారుగా నాలుగు కోట్ల విలువ చేసే భూమిని మండల కేంద్రంలో మార్కెట్ యార్డు కోసం విరాళంగా అందజేశారు.ముదిరెడ్డి కోదండ రెడ్డి, కమిషన్ సభ్యులు గోపాల్ రెడ్డి, భవాని రెడ్డి లతో కలిసి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తోశనివారం భేటీ అయ్యారు.మంత్రి తో యాచారం మండల కేంద్రంలో కూరగాయల మార్కెట్ ను ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలని మంత్రి ని కమిషన్ సభ్యులు కోరాతూ.పలు అంశాల పై రైతు కమిషన్ బృందం చర్చించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.రైతు సంక్షేమం కోసం మరింత అభివృద్ధికి కృషి చేస్తామని ప్రభుత్వం రైతు సంక్షేమం పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు.

## వికారాబాద్ జిల్లాలోకి త్రిబుల్ ఆర్ రోడ్డు వస్తే మరింత అభివృద్ధి.

వికారాబాద్, జూలై 19 (పద్మక్రాంతి ప్రతినిధి):




హైదరాబాద్ చుట్టూ పురోగతిని ప్రోత్సహించేందుకు నిర్మించిన ఔటర్ రింగు రోడ్డుకు (ఓఆర్ఆర్) ఇప్పటివరకు వికారాబాద్ జిల్లాకు అన్యాయమే జరిగింది. నూతనంగా ప్రతిపాదించిన త్రిబుల్ ఆర్ రోడ్డు రీజినల్ రింగ్ రోడ్ వికారాబాద్ జిల్లాను తాకనుంది. ఈ రోడ్డు పర్వతపూర్, కంకల్, సిద్దులూరు, అక్నాపూర్, పులుమామిడి, చీమలధరి గ్రామాల మీదుగా వెళ్లనుంది. ఈ రోడ్ వికారాబాద్ జిల్లాలో ప్రవేశించడంతో, పరిసర గ్రామాల భూములకు మంచి ధరలు రానున్నాయని స్థానిక నాయకులు చర్చించుకుంటున్నారు. ప్రాంతీయ అభివృద్ధికి ఇది పెద్ద బూస్ట్ గా మారనుంది. ఐటీ పార్కులు, పరిశ్రమలు, వాణిజ్య కేంద్రాల ఏర్పాటుకు అవకాశాలు కనిపిస్తున్నాయన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు న్యాయ సేవా సంస్థ అవగాహన.




పద్మక్రాంతి, జులై 19, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :

జడ్చర్ల మండల న్యాయసేవ సంస్థ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ నీహారిక, జూనియర్ సివిల్ జడ్జి, న్యాయ వాదుల బృందం కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. విద్యార్థులు న్యాయ వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు ప్రత్యేకంగా చదువుపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం తర్వాత హార్టుఫుల్నెస్ సంస్థ విద్యార్థులకు మానసిక ఉల్లాసం కొరకు ధ్యానంలో శిక్షణ అందజేశారు. ర్యాగింగ్ చట్టాలు, యాంటీ డ్రగ్స్ అవగాహన, సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని కోరారు. అవగాహనలో మాలిక్ షకీర్, సాహితీ రెడ్డి, శంకరాచారి, పురుషోత్తం, ప్రశాంత్, పాండు కుమార్ తదితర న్యాయవాదులు, ఎస్ఐ. జై. ప్రసాద్ వివిధ అంశాలలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర, అధ్యాపకులు రామకృష్ణ గౌడ్, రఘురాం, అధ్యాపకులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సార్వత్రిక విద్యాపీఠం పోస్టర్ ఆవిష్కరణ.

- కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే.



కొమరం భీమ్ ఆసిఫాబాద్, జులై 19,(పద్మక్రాంతి ప్రతినిధి ):

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్లో శనివారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అదనపు కలెక్టర్ దీపక్ తివారిలచే సార్వత్రిక విద్యాపీఠం పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.కలెక్టర్ సార్వత్రిక విద్య నమోదు లక్ష్యాన్ని ఈనెల 24 లోగా పూర్తి చేయాలన్నారు.డిఆర్డిఓ ఎస్ఈఆర్ పి వారు లెర్నర్స్ గుర్తింపు పూర్తి చేయాలని సూచించారు. ఎస్ఎస్సి, ఇంటర్ కోర్సులకు నిర్ణిత ఫీజు మీసేవ కేంద్రాలలో జులై 31 వరకు ఆన్లైన్లో నమోదు చేసుకోవచ్చు అన్నారు.

## పేద విద్యార్థికి జిల్లా కలెక్టర్ 50 వేల ఆర్థిక సహాయం.

కొమరం భీమ్ ఆసిఫాబాద్, జులై 19,(పద్మక్రాంతి ప్రతినిధి ):



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, కెరమరి మండలం నిషాని గ్రామానికి చెందిన పేద విద్యార్థి ఆత్రం వంశీకృష్ణకు 50 వేల రూపాయల చెక్కును శనివారం అందించారు. వంశీకృష్ణ చెన్నై ఐఐటీలో సీట్ సాధించినందుకు ఉన్నత విద్య కోసం అది అందజేశారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో చదివి ఐఐటీలో ప్రవేశం పొందడం గిరిజన యువతకు ఆదర్శనీయమని కొనియాడారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో పైకి ఎదగాలని ఆయన అన్నారు.

## జీవో 49 రద్దుకై సిపిఎం డిమాండ్.



కొమరం భీమ్ ఆసిఫాబాద్, జులై 19,(పద్మక్రాంతి ప్రతినిధి ):

కొమరం భీమ్ జిల్లాలోని 339 గ్రామాలను కవ్వాల్,తడోబా, ఇందేరి ఫారెస్ట్ లో కల్పివేయడం,గ్రామసభలు స్థానిక గిరిజనుల అభిప్రాయం తీసుకోకుండా జీవో తీసుకురావడం రాజ్యాంగ ఉల్లంఘనని, వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ జీవోను ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. శనివారం లింబుగూడా. భీమ్గూడా గ్రామాలలో కరపత్రాలు విడుదల చేశారు. ఆదివాసీలు, పేదలు జల్ జంగల్ జమీన్ నుంచి దూరమయ్యేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని అన్నారు. బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ జీవోను రేవంత్ సర్కారు అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# ఈపి ఆపరేటర్లకు పెండింగ్ లో ఉన్న ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలి




**రెబ్బెన, జులై 19, (పద్మక్రాంతి):**

బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఈపి ఆపరేటర్లకు పెండింగ్ లో ఉన్న ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్ వెంకటేశ్వర్ల కి, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయ–యూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, ఉపాధ్యక్షులు బయ్య మొగిలి ఆధ్వర్యంలో శనివారం మెమొరండం ఇచ్చారు. ఈపి ఆపరేటర్స్ గ్రేడ్ ప్రమోషన్లు (డీ నుండి సి, సి నుండి బి, బి నుండి ఏ)ను నిర్ణీత కాలప్రమాణంలో ఇవ్వవలసినదిగా కోరుకుంటున్నాము. గౌరవనీయులైన డైరెక్టర్ పి పి కి మేము ఖైరగూడ ఓసీపీ, బెల్లంపల్లి ఏరియాలో విధులు నిర్వహిస్తున్న ఈపి ఆపరేటర్లు, మా ప్రమోషన్ల గురించి మీ దృష్టికి తీసుకువస–్తున్నము. మేమందరం నిర్ణీత సర్వీసు కాలాన్ని పూర్తి చేసి, డీ నుండి సి, సి నుండి బి, బి నుండి ఏ గ్రేడ్‌లకు ప్రమోషన్ పొందడానికి అర్హతను సంపాదించాము. అయితే ఇప్పటివరకు ఈ ప్రమోషన్లు జారీ కాకపోవడం వల్ల మేము నిరుత్సాహానికి గురవుతున్నాము. గతంలో అనేకమార్లు యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చినప్పటికీ మా సమస్య పరిష్కారం కావట్లేదు అందువల్ల, మా అభ్యర్థన ఏమనగా, మాకు సంబంధించిన ప్రమోషన్లను నిర్ణీత టైం బౌండ్ లో ఇచ్చేలా తగిన చర్యలు తీసుకోవలసిందిగా గౌరవపూర్వకంగా కోరుతున్నాము.

ఈ చర్యల ద్వారా కార్మికుల సేవలకు గుర్తింపు లభించడమే కాకుండా, సంస్థ పట్ల గల నమ్మకాన్ని మరింతగా బలపరిచే అవకాశం ఉంటుంది.

డైరెక్టర్ ఆపరేషన్ గారికి ఖైరగూడ ఈపి ఆపరేటర్స్ మెమోరడం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎం కమిటీ సభ్యులు జూపాక రాజేష్, మారం శ్రీనివాస్, యూనియన్ డెలిగేట్స్ నలువాల గణేష్, మండల సంతోష్ కుమార్, పి లక్ష్మీనారాయణ, గోరుపాటి రఘుపతి, ఈ రమేష్, ఎండి ఆజాం, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ వి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో

# ఘనంగా బోనాల పండుగ




**రెబ్బెన, జూలై 19, (పద్మక్రాంతి):**

రెబ్బెన మండలంలోని సాయి విద్యాలయం (ఎస్.వి) ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్ర పండగ అయిన బోనాల పండుగను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి అధికారి దీకొండ సాయి తేజ వచ్చారు. పాఠశాల కరస్పాండెంట్ దీకొండ విజయ్ కుమారి తో పాటు ఉపాధ్యాయులు బోనాలను ఎత్తుకొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలుచుకున్నారు. బోనాల పండుగ ప్రత్యేకతను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా పోతురాజుల వేషాలతో విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దీకొండ సంజయ్ కుమార్ కొబ్బరికాయ కొట్టి బోనాల పండుగ ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ హిమబిందు, ఉపాధ్యాయులు మౌనిక, రాజేశం, మంజు ,లిల్లీ కుట్టి, నవ్య, నహీదా, లక్ష్మి మోహన్, విలాస్ తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో క్యాడర్ లేక బిఆర్ఎస్ చేర్చుకోవడంలో

# మాట తప్పినట్లు కాదా..?

## ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిని విమర్శించిన బిఆర్ఎస్ నాయకులు.



**పద్మక్రాంతి, జులై 19, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్:**

కాంగ్రెస్ పార్టీలో ఇతర పార్టీల నుండి చేరికలు ఉండవని చెప్పిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఇప్పుడు ఎందుకు బిఆర్ఎస్ ప్రతినిధులను చేర్చుకుంటున్నావని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాండు యాదవ్ ఆరోపించారు. మిడ్జిల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల నాయకులు విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు పాండు యాదవ్ మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ లను ఎందుకు చేర్చుకోవాల్సి వచ్చిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మాట మీద నిలబడడనే విషయం మరోసారి స్పష్టమైందన్నారు. బెల్ట్ షాప్స్ రద్దు, అక్రమ ఇసుక రవాణా ఉండదు, ప్రోటోకాల్ వద్దని, పైరవీ కారులకు, వ్యాపార వేత్తలకు స్థానం లేదని పెద్ద పెద్ద మాటలు చెప్పి... నేడు చేస్తుందేంటోనని ఆరోపించారు. సొంత పార్టీ కార్యకర్తలనే ఇబ్బంది పెడుతున్న చరిత్ర నీదని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిని విమర్శించారు.

కొద్దిమందిని ప్రలోభాలకు గురి చేసి జాయిన్ చేసుకున్నంత మాత్రాన బిఆర్ఎస్ కు వచ్చే నష్టమేమి లేదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చూపిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ సుదర్శన్ బరిగెల, మాజీ జడ్పీటీసీ శశిరేఖ బాలు, మాజీ సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు జంగారెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ లు మంజుల భాస్కర్, సునీతా నర్సింహా రెడ్డి, సీనియర్ నాయకులు జగన్ గౌడ్, కాడయ్య, ఎల్లయ్య యాదవ్, సుకుమార్, గంజి శేఖర్, యూత్ అధ్యక్షులు పట్నం బంగారు, షోషల్ మీడియా అధ్యక్షులు భీమ్ రాజ్ మంద, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు లక్ష్మణ్, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి నాయక్, నాయకులు జైపాల్ రెడ్డి, రాములు, గోపాల్ ముదిరాజ్, గణేష్ నాయక్, ప్రేమ్ కుమార్, మల్లేష్, సాయిలు ఆంజనేయులు, స్వామి నాయక్, శ్రీనివాస్ నాయక్, రామస్వామి గౌడ్, ఆంజనేయులు ఉన్నారు.

# సిపిఐ నేత చందు కేసులో పురోగతి

- రియల్ గొడవలతోనే హత్య జరిగింది
- మీడియాతో సౌత్ ఈస్ట్‌జోన్ డీసీపీ చైతన్య రెడ్డి

**హైదరాబాద్,జూలై19(పద్మక్రాంతి):**

సీపీఐ నేత కేతావత్ చందునాయక్ హత్య కేసులో పోలీసులు పురోగతి సాధించారు. ఈ ఘటనలో ఐదుగురిని అరెస్ట్ చేశారు. రియల్ గొడవలతో తనను వెన్నంటి ఉన్న వ్యక్తి ఈ హత్యకు పాల్పడ్డట్లు గుర్తించారు. ఈనెల 15న మలక్‌పేట పరిధిలోని శాలివాహననగర్ పా–ర్కులో చందునాయక్‌ను దుండగులు తుపాకీతో కాల్చి చంపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఐదుగురిని ఇవాళ అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సౌత్ ఈస్ట్‌జోన్ డీసీపీ చైతన్య రెడ్డి మీడియాకు వెల్లడించారు. ఈ నెల 15న మలక్‌పేటలో ఉదయం 7.30 గంటల సమ–యంలో పార్కు వద్ద చందునాయక్‌పై తుపాకీతో కాల్పులు జరిపారు. కారం చల్లి, కాల్పులు జరిపి నిందితులు పరారయ్యారు. చందునాయక్ సీపీఐ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు. ఈ కేసులో మొత్తం ఆరుగురి ప్రయేయం ఉంది. దొంతి రాజేశ్‌ను ప్రధాన నిందితుడిగా గుర్తించాం. కాల్పులకు ముందురోజు నిందితులు రెక్కీ కూడా నిర్వహించారు. చందునాయక్‌కు రాజేశ్‌తో విభేదాలున్నాయి. ఇద్దరూ భూదాన్ భూముల్లో సీపీఐ తరఫున పేదలతో గుడిసెలు వేయించారు. ఆ తర్వాత వారికి పట్టాలు ఇప్పించాలని నిర్ణయించుకున్నారు. రాజేశ్ కూడా తన తరఫున కొందరితో గుడిసెలు వేయించాలని భావించాడు. గుడిసెలు వేయించేందుకు రాజేశ్ 1300 మంది నుంచి డబ్బులు వసూలు చేశాడు. ఈ విషయంలో చందునాయక్, రాజేశ్ మధ్య విభేదాలు తలెత్తాయి. వాళ్లిద్దరూ కలిసి కొన్ని స్థిరాస్తి వివాదాలు కూడా సెటిల్ చేశారు. ఒక బిల్డర్ వద్ద రూ.12 లక్షలు వసూలు చేశారు. సెటిల్‌మెంట్ ద్వారా వచ్చిన డబ్బు ఇవ్వలేదని, పార్టీకి దూరం చేశాడని కూడా రాజేశ్ కోపం పెంచుకున్నాడు. ఈ క్రమంలో చందునాయక్ హత్యకు ఏపీకి చెందిన కొందరు నేరగాళ్లతో ప్లాన్ చేశాడు. రాజేశ్, ఐదుగురు ముఠా సభ్యులు కలిసి మలక్‌పేట పార్కు వద్దకు చేరుకున్నారు. తుపాకులతో పాటు– కారం, కత్తులు కూడా కారులో పెట్టుకొని వచ్చారు. తుపాకులు విఫలమైతే కత్తులతో నరికేయాలని ఏర్పాట్లు– చేసుకున్నారు. కాల్పుల తర్వాత ఉప్పల్ భగాయత్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి కోదాడకు వెళ్లారు. రాత్రి కావలి చెక్‌పోస్టు వద్ద కొందరు నిందితులను పట్టు–కున్నాం. మరికొందరు నిందితులను జనగామ చెక్‌పోస్టు వద్ద అదుపులోకి తీసుకున్నాం. నిందితుల నుంచి 2 నాటు– తుపాకులు, బంగారం, నగదు స్వాధీనం చేసుకున్నమని డీసీపీ వెల్లడించారు.




## లక్ష్మీనరసింహా స్వామిని దర్శించుకున్న మాజీ రాష్ట్రపతి మనవడు సర్వేపల్లి వెంకటేశ్వరరావు.



**పద్మక్రాంతి, యాదగిరిగుట్ట:**

యాదగిరి గుట్టలోని లక్ష్మీనరసింహ స్వామిని శనివారం మాజీ రాష్ట్రపతి మనవడు సర్వేపల్లి వెంకటేశ్వరరావు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐల్లయ్యలు దర్శించుకున్నారు.

ఆలయ కార్యనిర్వాహణాధికారి ఐఏఎస్. ఎస్. వెంకట్రావ్, ఆలయ అర్చకులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు. ఆలయంలో వేదాశీర్వచనం చేసిన వేద పండితులు స్వామి వారి చిత్రపటం, లడ్డు ప్రసాదం ఆలయ అధికారులు అందజేశారు .

## ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో కృష్ణయ్య.



**పద్మక్రాంతి, జూలై 19, (ఉర్కొండ ప్రతినిధి):**

మండలంలోని రేవల్లి గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇండ్లను ఎంపీడీవో కృష్ణయ్య పరిశీలించారు. మంజూరైన ఇండ్ల లబ్ధిదారులను కలిసి వారు చేపట్టిన నిర్మాణ పనులను చూశారు. ఇండ్ల పనులను వేగవంతం చేసి బేస్మెంట్ లెవెల్ పూర్తి కాగానే పంచాయతీ కార్యదర్శిచే ఫోటో కాప్చర్ చేయించుకొన్నట్లయితే మొదటి విడత రూ. 1,00,000 లు లబ్ధిదారుల ఖాతాకే నేరుగా జమచేయబడతాయన్నారు. అనంతరం గ్రామంలోని నర్సరీని సందర్శించి వనమహోత్సవ లక్ష్యానికి అనుగుణంగా ఎక్కువ మంది కూలీలను పనిలో పెట్టి త్వరగా గుంతలు తీయడం, మొక్కలు నాటించడం పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచనలు చేశారు. ఈ సందర్శనలో టి.ఏ రోజా, పంచాయతీ కార్యదర్శి సురేష్ కుమార్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వీడి బిజెపిలో చేరిన

# నాగిరెడ్డి పల్లి కార్యకర్తలు.



**పద్మక్రాంతి, జులై 19, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/మిడ్జిల్:**

నరేంద్రమోదీ పాలనలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నాగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీజేపీ లో చేరారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్. బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నర్వ మండల బీజేపీ అధ్యక్షులు అజిత్ సింహ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్ నగర్ పార్లమెంట్ లో సంవత్సర కాలంలో ఎంపీ డికె. అరుణ చేస్తున్న అభివృద్ధిలో తాము భాగసా–్వములై స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపుకు దోహదపడతారని అన్నారు. బీజేపీలో చేరిన వారిలో నాగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన జి. మహేందర్, పీ. కొండన్న, న్. నవీన్ కుమార్, జె. ఆనంద్, ఎస్. గోవిందు, చేరారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు దోకూరు తిరుపతి రెడ్డి, అప్పంపల్లి మాజీ సర్పంచ్ వై. తిరుపతి రెడ్డి, బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ భాస్కర్ రెడ్డి, నర్వ మండల అధ్యక్షులు అజిత్ సింహరెడ్డి, నాగిరెడ్డిపల్లి పరుశురాం, విజయ్, మొగులన్న, అప్పంపల్లి బిజెపి బూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల రక్షణ కోసమే కాటన్ సెర్చ్ - శంషాబాద్ డిసిపి రాజేష్




**నందిగామ, జులై 19 ( పద్మక్రాంతి):**

శాంతిభద్రతల పరిరక్షణ కోసం కాటన్ సెర్చ్ నిర్వహించినట్లు శంషాబాద్ డిసిపి రాజేష్ తెలిపారు. నందిగామ మండల కేంద్రం, అయ్యప్ప టెంపుల్ కాలనీ లో నందిగామ సిఐ ప్రసాద్ నేతృత్వంలో శనివారం కాటన్ సెర్చ్ ద్వారా ప్రతి ఇండ్లు, దుకాణాలను పోలీసులు తనిఖీలు నిర్వహించి.. శాంతిభద్రత ల పరిరక్షణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిసిపి రాజేష్ మాట్లాడుతూ గ్రామాలలో శాంతి భద్రతల కోసం సిపి ఆదేశాల మేరకు కాటన్ సెర్చ్ నిర్వహించామని తెలిపారు. గ్రామంలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే సరైన పత్రాలు లేని 42 ద్విచక్ర వాహనాలు, 4 రిఫీలింగ్ గ్యాస్ సెంటర్లు, నాలుగు బెల్ట్ షాపులు, 8 బాగ్స్ గుట్కాలు, 285 గ్రాములు గంజాయి, ఒక చైల్డ్ లేబర్ సీజ్ చేసినట్లు తెలిపారు. సరైన పత్రాలు అందజేసి వాహనాలు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ పూర్ణచందర్, ఏసీపి శ్రీకాంత్ గౌడ్, సీఐలు 6, ఎస్ఐలు 10, ఏఎస్ఐలు 20, హెడ్ కానిస్టేబుల్ 35, పోలీస్ సిబ్బంది 170, మొత్తం సుమారు 270 మంది పోలీసులు కాటన్ సెర్చ్ లో పాల్గొన్నారు.

ఆదివారం, జులై 20, 2025

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి)
తెలుగు దినపత్రిక

# మీ తమ్ముడిగా అండగా ఉంటా..

## ▪ మహిళలకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హామీ.





**పద్మక్రాంతి, జులై 19, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/మిడ్జిల్:**

మహిళలు ఆర్థికంగా స్వయం ఉపాధి కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. జడ్చర్లలో ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ యాత్ర శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ యాత్రకు ముఖ్య అతిథులుగా మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కోత్వాల్, జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి , జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ...
మహిళల అభివృద్ధి కాకుండా సమాజ అభివృద్ధి సాధ్యం కాదని, మహిళా సాధికారత మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతని పేర్కొన్నారు. మీ తమ్ముడిగా నేను మిమ్మల్ని ఎప్పటికీ కాపాడతానని అన్నారు. జడ్చర్లను అభివృద్ధిలో నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దతామని తెలిపారు. మైనారిటీ మహిళల కోసం కుట్టు మిషన్లను అందజేశారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత, బాదేపల్లి మార్కెట్ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి, కౌన్సిలర్లు, మార్కెట్ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా.. 12 మంది గాయాల పాలైన కళాశాల విద్యార్థులు

- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి.
- పరామర్శించిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.



**పద్మక్రాంతి, జులై 19, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/మిడ్జిల్ :**

జడ్చర్ల నుంచి గంగాపురం వైపు వెళ్తున్న ఆటో బోల్తా పడిన ఘటనలో 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో ఆటోలో 9 మంది కళాశాల విద్యార్థులు ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి వెంటనే స్పందించి, తీవ్రంగా గాయపడి జడ్చర్ల ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను అయన పరామర్శించారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి



**నాగారం, జూలై 19 తుంగతుర్తి (పద్మక్రాంతి ప్రతినిధి):**

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని నాగారం ఎంపీడీవో కే మారయ్య అన్నారు. శుక్రవారం రాత్రి నాగారం మండల పరిధిలోని పసునూరు గ్రామంలోని మోడల్ స్కూల్ నందు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట మోడల్ స్కూల్ సిబ్బంది ,పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

# ఏపీలో కక్షపూరిత రాజకీయాలు

- మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు లేవు
- రాజకీయ ఒత్తిళ్లతో కేసులు నమోదు
- వైసిపి ఎంపి మిథున్ రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ,జూలై19(పద్మక్రాంతి):**



ఏపీలో మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు లేవు.. రాజకీయ ఒత్తిడితోనే తనపై కేసు పెట్టారని వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్ రెడ్డి తెలిపారు. మద్యం కేసులో తన పాత్రపై ఆధారాలు ఉంటే చూపించాలని డిమాండ్ చేశారు. వైఎస్సా-ర్‌సీపీలో ముఖ్యమైన నాయకులను జైల్లో పెట్టడమే టార్గెట్‌గా కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఇదే సమయంలో సిట్ విచారణకు తాను హాజరు అవుతున్నట్టు మిథున్ రెడ్డి చెప్పారు. ఈ క్రమంలోనే మిథున్ రెడ్డి ఢిల్లీ నుంచి విజయవాడకు బయలు దేరేముందు మీడియాతో మాట్లాడారు. ఏపీలో కక్షపూరిత రాజకీయాలు జరుగుతున్నాయని, మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు లేవు. ఈ కేసులో ఎలాంటి సీజర్లు లేవు, సాక్ష్యాలు లేవని అందుకే కేసులకు భయపడే ప్రసక్తి లేదన్నారు. భయపడే వ్యక్తిని అయితే రాజకీయాల్లోనే ఉండను. వీటన్నిటిని ధైర్యంగా ఎదుర్కొంటాను. ఈ కేసుల నుంచి బయటపడతాను. నా పాత్రపై ఆధారాలు ఉంటే చూపించండి. నా ఫోన్లు మీకు ఇస్తా.. దర్యాప్తునకు సహకరిస్తాను. సిట్ వద్ద ఎలాంటి ఆధారాలు లేవు. రాజకీయ ఒత్తిడితోనే నాపై కేసు పెట్టారు. ముందుగానే ఒక వ్యక్తిని జైల్లో వేయాలని నిర్ణయించుకుని.. ఆ తర్వాత దాని చుట్టూ కథ అల్లుతున్నారని మండుపడ్డారు. తమకు అనుకూలంగా ఉన్న వారిని నయానో.. భయానో ఒప్పించి స్టేట్‌మెంట్లు తీసుకుంటున్నారు. నోటి మాటలతో ప్రకటనలు ఇప్పించి కేసు నడుపుతున్నారు. ముఖ్యమైన నాయకులను జైల్లో పెట్టడమే టార్గెట్ గా కేసులు పెడుతున్నారు. మద్యం కేసు వారి టార్గెట్ కాదు. తమకు నచ్చని వారిని వేధించేందుకు రకరకాల కథలు అల్లుతున్నారు.. ఇదేమి కొత్తది కాదు. 2014-19 లోను నాపై తప్పుడు కేసులు పెట్టారు. నేనేదో దాడి చేశానని నాడు టీడీపీ హయాంలో కేసు పెట్టారు. నేను తప్పు చేయలేదని ఎంత చెప్పినా వినకుండా జైల్లో పెట్టారు. అప్పుడు తప్పుడు సాక్షాలు చెప్పిన వారంతా.. మళ్లీ కోర్టుకు వచ్చి అదంతా తప్పు అని చెప్పారు. దాంతో కోర్టు ఆ కేసును కొట్టివేసింది. మళ్లీ అదే తరహాలో ఇప్పుడు అరెస్టు చేస్తున్నారు. వీటన్నిటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఎవరినైనా అరెస్టు చేయాలనుకుంటే ముందుగా ఎల్లో మీడియాలో.. మాస్టర్ మైండ్ అని కట్టుకథలు అల్లుతున్నారు. గతంలో ఇతరులను మాస్టర్ మైండ్ అన్నారు.. ఇప్పుడు నన్ను మాస్టర్ మైండ్ అంటున్నారు.. రేపు ఇంకొకరిని పట్టుకొచ్చి అతన్ని మాస్టర్ మైండ్ అంటారు. ఏదోరకంగా మాపై బురద జల్లాలని చూస్తున్నారు. కొద్దిమంది అధికారులను తీసుకొచ్చి భయపెట్టి.. ఒప్పుకోకపోతే జైల్లో పెడతామని ప్రకటనలు తీసుకుంటున్నారు. మేము ఎక్కడ కలిశామో ఆధారాలు చూపండి. నోటి మాటతో కేసు పెడతారా?రేపు రాబోయే రోజుల్లో ఇదే అధికారులను బెదిరించి చెప్పించారని కోర్టులో చెబుతారు.. కేసు కొట్టివేస్తారు. గతంలో కూడా ఇలాగే నాపై తప్పుడు కేసు పెడితే కోర్టు కొట్టేసింది. ఈ కేసులో రేపు జరగబోయేది కూడా ఇదేనన్నారు. మద్యం కేసులో మొదట్లో 50వేల కోట్లు అన్నారు. ఆ తర్వాత 30,000 కోట్లు-.. అటు- తర్వాత 3000 కోట్లు- అని అంటున్నారు. 3000 కోట్లు ఎక్కడ అంటే.. ఎలక్షన్‌లో ఖర్చు పెట్టారని చెబుతున్నారు. సిట్ చెప్పే కట్టు కథలు నమ్మదగినవి కాదు. ఎక్కడైనా డబ్బును సీజ్ చేశారా?. పెట్టు-బడులు పెట్టారా?. ఇవన్నీ లేకుండా కేవలం నోటి మాటతో కథలు చెబుతున్నారు. అరెస్టు చేసి ఇబ్బంది పెట్టాలని లక్ష్యంతోనే ఈ కేసులు పెట్టారు.. ఈ కేసు ముందుకు వెళ్లే పరిస్థితి లేదు. ఒక ఎంపీగా నా పాత్ర పార్లమెంటు- నియోజకవర్గం వరకే పరిమితం. మద్యం విధానాల్లో నేను జోక్యం చేసుకోలేదు. పార్లమెంటు-లో చట్టాల రూపకల్పనలో చర్చల్లో పాల్గొనడమే మా పని. మరెక్కడ కూడా నేను జోక్యం చేసుకోలేదు. కేవలం కక్ష సాధింపులో భాగంగానే కేసులు బనాయించారు. ఈ కేసులను ధైర్యంగా ఎదుర్కొంటాను. ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అన్నింటికీ మేము రెడీగా ఉన్నాం. తప్పు చేయనంతవరకు భయపడాల్సిన పనిలేదని మిథున్ రెడ్డి అన్నారు.

# పవర్ లేకపోయేసరికి ఉండలేక పోతున్న కెటిఆర్

- **కెటిఆర్‌ను సిరిసిల్లలో తరిమి కొట్టడం ఖాయం**
- **మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ నేత మైనంపల్లి విమర్శలు**

**హైదరాబాద్,జూలై19(పద్మక్రాంతి):**



పవర్ లేకపోతే కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు బతకలేక పోతున్నారని కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంతరావు దెప్పిపొడిచారు. కేటీఆర్ తన కంటే జూనియర్, బచ్చాగాడని ఎద్దేవా చేశారు. కేటీఆర్‌ను సిరిసిల్లాలో చెప్పుతో కొట్టే రోజులు వస్తాయని హెచ్చరించారు. కేటీఆర్ తన జీవితంలో ఏనాడూ ముఖ్యమంత్రి కాలేరని విమర్శించారు. శనివారం గాంధీభవన్‌లో మైనంపల్లి హన్మంత రావు మీడియాతో మాట్లాడుతూ కెటిఆర్ తీరుపై మండిపడ్డారు. కేటీఆర్ బాసన్లు తోముకోవాల్సిందేనని ఎద్దేవా చేశారు. మా జోలికి వస్తే మీ బావపై ఎటాక్ చేస్తామని హెచ్చరించారు.ఏం చేయడానికి భారత రాష్ట్ర సమితి పెట్టారని నిలదీశారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల కేటీఆర్ మైండ్ పనిచేయడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే కేటీఆర్, హరీష్‌రావు ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. బావ, బామ్మర్ధుల బట్టలు విప్పుతానని మైనంపల్లి హన్మంతరావు వార్నింగ్ ఇచ్చారు. కేటీఆర్ రెడ్‌బుక్ పెట్టుకొని ఏం చేస్తారని ప్రశ్నించారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేటీఆర్ బద్నాం చేశారని విమర్శించారు. సెటిలర్స్‌ను కాపుడుకుంటానని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. గ్రేటర్‌లో బీఆర్ఎస్‌కి 24 సీట్లు ఇచ్చిన సెటిలర్స్‌పై కేటీఆర్‌కి అంత కోపం ఎందుకని నిలదీశారు. లోకల్, నాన్ లోకల్ అనే ఫీలింగ్ ఎందుకు తె-స్తున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో కేటీ-ఆర్ షాడో ముఖ్యమంత్రిగా పనిచేశారని ఆరోపించారు. కేటీ-ఆర్ ది నరం లేని నాలుక అని ఆక్షేపించారు. జర్నలిస్ట్ స్వేచ్ఛ చనిపోవడానికి కారణం కేటీఆర్. ఆయన ప్రవ-ర్తనలో మార్పు లేదు.. ఇప్పటికీ అలాగే మాట్లాడుతున్నాడు. కేటీఆర్ అరాచకాలపై పుస్తకం రాస్తాను. గడపగడపకి నేను రాసే పుస్తకాన్ని ఇచ్చే బాధ్యత నాదే. భార్య, భర్తలను కేటీఆర్ విడదీశాడని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కి లేదు. ఏపీలో వైసీపీ నేతలు భయపడి విదేశాలకు, వేరే రాష్ట్రాలకు పారిపోయారు. మూసీ చుట్టూ ఉన్న అక్రమ ఇళ్లు కూలగొడుతాం.. అడ్డు రావద్దని కేటీ-ఆర్ చెప్పాడు. పైసలు తీసుకొని పదవులు ఇస్తామని బీఆర్ఎస్ నాయకులు మోసం చేశారు. కేటీ-ఆర్ జైలు ఊచలు లెక్కపెట్టే రోజులు వస్తాయి. హరీష్‌రావు, కేటీ-ఆర్‌లను అరెస్ట్ చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్థం కావట్లేదు. కేటీఆర్‌కి ఆయన భాషలో చెబితేనే అర్థం అవుతుంది. కాంగ్రెస్ హై కమాండ్ పిలుపునిస్తే లక్షలాది మంది శ్రేణులు రోడ్లపైకి వస్తారని మైనంపల్లి హన్మంతరావు హెచ్చరించారు.

# సాగర్ క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీక్

## గతంలో మరమ్మత్తులు చేసినా కానరాని ఫలితం

**నాగార్జునసాగర్,జూలై19(పద్మక్రాంతి):**



తాజాగా ప్రాజెక్టులోని నాలుగు క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీకవుతోంది. దీంతో ఆందోళన నెలకొంది. బహుళార్థసాధక ప్రాజెక్టు నాగార్జునసాగర్‌కు ఎగువన ఉన్న శ్రీశైలం నుంచి వస్తున్న భారీ వరదతో సాగర్ జలాశయం నిండుకుండను తలపిస్తోంది. అయితే, సాగర్ క్రస్ట్ గేట్ల ద్వారా నీరు లీకేజీ కావడంతో ముప్పు పొంచి ఉందని నిపుణులు హెచ్చరికలు చేస్తున్నారు. జలశయానికి భారీగా వరద నీరు వచ్చినప్పుడల్లా స్పిల్‌వే దెబ్బతింటూనే ఉంది. వాస్తవానికి సాగర్ గేట్ల సామర్థం 20 లక్షల క్యూసెక్కులు కాగా, భారీ వరదలతో దెబ్బతిన్నచోట్ల మొదట్లో చిన్న చిన్న మరమ్మతులు చేశారు. 2009లో భారీగా వరద పోటెత్తినప్పుడు స్పిల్‌వే దెబ్బతింది. దీంతో 2010-12 లో రూ.40 కోట్లతో మరమ్మతులు చేపట్టారు. అప్పుడు జాతీయ నిర్మాణ సంస్థ (ఎన్‌ఏసి) సూచించిన మేరకు కాంక్రీట్ మిక్స్‌డ్ డిజైన్ ప్రకారం సిలికా ఫ్యూమ్, స్టీల్‌వైర్ ఫైబర్‌తో గుంతలను పూడ్చారు. ఆ ప్రాంతాల్లో ఎక్కడో ఒకచోట మినహాయిస్తే స్పిల్‌వే ఇంతవరకూ దెబ్బతినలేదు. మళ్లీ కొత్త ప్రాంతాల్లో గుంతలు పడినచోట అదే పద్ధతిలో మరమ్మతులు చేస్తే డ్యామ్‌కు భద్రత చేకూరుతుంది. 2012 లో స్పిల్‌వే భారీగా దెబ్బతింది. డ్యాం స్పిల్‌వేకు ఎం 60 కాంక్రీట్ వాడినప్పటికీ ఫలితం లేకపోయింది. ఏటా మరమ్మతులు చేస్తున్న పరిస్థితులు మెరుగుపడటం లేదు. ఆ తర్వాత 2013, 2020, 2021 సంవత్సరాల్లో వచ్చిన వరదలకు స్పిల్‌వేపై సుమారు 30 మీటర్ల లోపు భారీగుంతలు ఏర్పడ్డాయి. స్పిల్ వే మరమ్మతులకు నిధులు విడుదల చేయాలని ఇంజనీర్లు పలుమార్లు అప్పటి రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదికలు పంపించారు. గుంతల పరిమాణం పెరగడంతో రాష్ట్ర ప్రభుత్వం 2022లో రూ.20 కోట్లు- మంజూరు చేసింది. నాగార్జునసాగర్ జలాశయానికి రోజుకు 5 నుంచి 7 లక్షల క్యూసెక్కుల మేర నీరు రావడంతో అధికారులు అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేశారు. కోట్లాది రూపాయలు వెచ్చించి సాగర్‌కు ఏటా మరమ్మతులు చేస్తున్నా పరిస్థితులు మెరుగుపడటం లేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్పిల్ వే మరమ్మతు పనులకు సంబంధించి రూపకల్పనలో భాగంగా రూ.20 కోట్ల వ్యయంతో 2023 మార్చిలో మొదటి దశ పనులు ప్రారంభించి చివరి దశ పనులు 2023 అక్టోబర్‌లో పూర్తి చేశారు. అయితే ఈ పనులను చేపట్టిన స్వప్న కంస్ట్రక్షన్ గ్రూప్ కంపెనీ గతంలో ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల నుంచి నీటి విడుదల ద్వారా వరద ఉధృతికి ఏర్పడిన సుమారు 10 అడుగుల లోతు గుంతలను ఆధునిక పద్ధతుల ద్వారా పూడ్చామని, రాబోయే వరద ఉధృతికి ఈ భారీ గుంతలకు వేసిన కాంక్రీట్ చెదిరిపోకుండా ఉ ండడానికి విదేశాల నుంచి ప్రత్యేకంగా తెప్పించిన 'ఎం 60 గ్రేడ్ సిలికాన్ ఫైబర్ రీ ఇన్ఫోర్స్ డ్ కాంక్రీట్'ను ఉపయోగించామని తెలిపారు. గుత్తేదార్లు చేపట్టిన మరమ్మతుల్లో నాణ్యత లేకపోవడంతో వరదల్లో మళ్లీ గుంతలు ఏర్పడ్డాయి. నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. గుత్తేదార్లు నిర్మాణంలో నాణ్యత లోపాలు సాగునీటి ప్రాజెక్టుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రతి ఏటా ప్రవాహ ఉధృతికి అవి పెద్దవై పోతున్నాయి. వీటిని ఉపేక్షిస్తే సాగర్ భద్రతకు ముప్పు అని ఇంజినీర్లు చెబుతున్నారు. తాజాగా ప్రాజెక్టులోని నాలుగు క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీకవుతోంది. సాగర్ ప్రా-జెక్టుకు మొత్తం 26 క్రస్ట్ గేట్లు- ఉన్నాయి. వాటిలో 8, 23, 24, 25వ నంబర్ క్రస్ట్ గేట్ల నుంచి వరద బయటకు వస్తోంది. నాలుగు గేట్లకు రబ్బర్ సీల్ నీరు కిందికి వెళ్తోంది. ఇలా ప్రతిరోజూ 70 క్యూసెక్కుల నీరు లీకవుతున్నట్లు- తెలుస్తోంది. అయితే మేలోనే ఆ గేట్లకు అధికారులు మరమ్మతులు చేశారు. అయినప్పటికీ నీరు లీకవుతుండటం పట్ల నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# గంజాయి విక్రయిస్తున్న సెంట్రింగ్ వర్కర్ అరెస్టు

- **4.300 కిలోల గంజాయి, సెల్ ఫోన్ స్వాధీనం**

**పద్మక్రాంతి జూలై 19 (చేవేళ్ల, ప్రతినిధి):**



నిషేధిత మాదక ద్రవ్యమైన గంజాయిని అక్రమంగా విక్రయిస్తున్న ఓ సెంట్రింగ్ కార్మికుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంఘటన శనివారం మోకిలా పోలీస్ స్టేషన్ పరిధిలో మోకిలా గ్రామంలోని బ్లూ ఫీన్ విల్లాస్ వద్ద ఓ వ్యక్తి గంజాయి విక్రయిస్తుండగా మోకిలా పోలీసులు రాజేంద్రనగర్ ఎస్ఓటి పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి 4.300 కిలోల గంజాయితో పాటు ఓ సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఎస్ హెచ్ ఓ వీరబాబు కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. ఒడిస్సా రాష్ట్రం, కేంద్రపర జిల్లా, రాజ్ నగర్ తానే, మనపర గ్రామానికి చెందిన శిషిర్ నాథ్ (28) వృత్తిరీత్యా సెంట్రింగ్ కార్మికుడు కావడంతో శంకర్ పల్లి మండల పరిధిలోని మోకిలా బ్లూ ఫిన్ వెంచర్ యందు గల విల్లాస్ లో నివాసం అంటున్నాడు. అతని స్నేహితుడు ఒడిశాకు చెందిన ఓకులానందనాథ్ తో కలిసి ఒడిస్సా నుంచి గంజాయి కొనుగోలు చేసి అక్రమ సంపాదన కోసం గంజాయిని ప్యాకెట్ల రూపంలో నిల్వ చేసుకొని మోకిలా గ్రామ శివారులోని కార్మిక ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు. పోలీసులకు అందిన విశ్వాసనీయ సమాచార మేరకు పోలీసులు గంజాయి విక్రయిస్తుండగా నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. మాదకద్రవ్యాల రవాణా నియోగం మరియు నిలువలపై పూర్తిగా కఠినమైన విధంగా స్పందించనున్నారని ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే 10 సంవత్సరాల జైలు శిక్ష పడుతుందని వీరబాబు హెచ్చరించారు. కనుక మాదక ద్రవ్యాల రవాణా విక్రయం వినియోగాలకు దూరంగా ఉండాలని ఆయన యువతను హెచ్చరించారు. ఎవరికైనా సమాచారం ఉంటే తక్షణమే సమీప పోలీస్ స్టేషన్లో గాని 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు గాని సమాచారం అందించాలని ఆయన తెలిపారు. మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తుకు ముప్పని మన సమాజాన్న రక్షిద్దామని అందుకు పోలీసులు నీ తోడుగా ఉంటారని ఆయన తెలియజేశారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక




# రామయాణలో పనిచేయడం గర్వంగా ఉంది

## హన్స్ జిమ్మర్‌తో కలసి సంగీతం అందిస్తున్న రహమాన్



నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'రామాయణ' భారీస్థాయిలో తెరకెక్కుతోంది. ఇక 'రామాయణ' రెండు భాగాలుగా విడుదల కానుంది. మొదటి భాగం2026 దీపావళికి, రెండవ భాగం 2027లో విడుదల కానుంది. ఇప్పటికే ఈ చిత్ర ప్రధాన తారాగణం ఖరారైంది. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. రూ.4000 కోట్లతో ఇది తెరకెక్కుతోంది. ఈ సినిమాకు హాలీవుడ్ మ్యూజిక్ దర్శకుడు హన్స్ జిమ్మర్‌తో కలిసి ఏఆర్ రెహమాన్ స్వరాలు అందిస్తున్నారు. తాజాగా ఈ సినిమా మ్యూజిక్‌పై ఏఆర్ రెహమాన్ ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడారు. ఇంత పెద్ద ప్రాజెక్ట్‌కు ఇలాంటి గొప్ప సంగీత దర్శకుడితో కలిసి పనిచేస్తానని నేనే కాదు.. ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. రామాయణ' మన భారతీయ సంస్కృతి. ఇలాంటి ప్రాజెక్ట్‌లో అవకాశం రావడం నాకు గర్వంగా ఉంది. అంతా అనుకున్నట్లుగా జరిగి మీ ముందుకు దీన్ని తీసుకురావాలని కోరుకుంటున్నాను. నేను, హన్స్ జిమ్మర్ దీనికోసం ఎన్నో సెషన్‌లు వర్క్ చేశాం. మొదటిది లండన్‌లో, రెండోది లాస్ ఏంజెలెస్‌లో, మూడో సెషన్ దుబాయ్‌లో చేశాం. హన్స్ అన్ని విషయాల్లో నాలానే ఆలోచిస్తారు. మన సంస్కృతిపై ఎంతో గౌరవం ఉంది. తనకు ఏమైనా అర్థం కాకపోతే 'దీన్ని వెస్ట్రన్ స్టైల్‌లో కంపోజ్ చేయచ్చా' అని అడుగుతారు. రామాయణ సినిమా అందరూ ఆశ్చర్యపోయేవిధంగా రానుంది. కచ్చితంగా చరిత్ర సృష్టిస్తుందని రహమాన్ అన్నారు.హన్స్ జిమ్మర్ ఎన్నో హాలీవుడ్ సినిమాలకు సంగీతం అందించారు. 'డ్యూన్', 'ఇంటర్ స్టెల్లార్' వంటి చిత్రాలకు మ్యూజిక్ డైరెక్టర్‌గా తన ప్రతిభతో ఆకట్టుకున్నారు. రెండుసార్లు ఆస్కార్ అవార్డులను, ఐదుసార్లు గ్రామీ అవార్డులను సొంతం చేసుకున్నారు. ఇప్పుడు 'రామాయణ'కు మన లెజెండరీ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఆయనతో పాటు వర్క్ చేస్తున్నారు.






# మెగా 157 షూట్ పార్ట్ లీక్

- ఇలాంటి వాటిపై చర్యలు తప్పవని టీమ్ హెచ్చరిక

మెగాస్టార్ చిరంజీవి - అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతున్న 'మెగా 157' సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతోంది. ఈ చిత్రాన్ని 2026 సంక్రాంతికి విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. చిరంజీవి సరసన లేడీ సూపర్ స్టార్ నయనతార కథానాయికగా నటిస్తోంది. అయితే ఇప్పటివరకు ఈ సినిమాకు సంబంధించిన అధికారిక అప్డేట్లు- ఏవీ బయటకు రాకపోయినా, అభిమానులలో మాత్రం ఉత్కంఠ ఏ మాత్రం తగ్గడం లేదు. ఇప్పటివరకు షూటింగ్ వివరాలు బయటకు రాకుండా బాగా జాగ్రత్తలు తీసుకుంటున్న బృందానికి.. ఒక చేదు అనుభవం ఎదురైంది. ప్రస్తుతం కేరళలో జరుగుతున్న షెడ్యూల్‌లో చిరంజీవి - నయనతారపై కీలక సన్నివేశాలు, ఒక పాట చిత్రీకరిస్తుండగా, అందులో భాగంగా ఓ వీడియో లీక్ అయింది. ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ విషయాన్ని గమనించిన చిత్రబృందం తాజాగా అధికారికంగా స్పందించింది.. అలాంటి లీక్‌లను పంచుకోవద్దని .. అభిమానులు మేకర్స్ నుండి వచ్చే అధికారిక అప్డేట్ కోసం ఓపికగా ఉండాలని, లీక్‌డ్ కంటెంట్‌ను షేర్ చేయకుండా సహకరించాలని బృందం విజ్ఞప్తి చేస్తోంది. 'ఇలా సెట్స్ లోపల తీసిన ఫోటోలు, వీడియోలు బయటకు రావడం వల్ల సినిమా మీద నెగెటివ్ ఎఫెక్ట్ పడుతుంది. పైగా ఇది కేవలం లీక్ కాదు, కాపీరైట్ హక్కుల ఉల్లంఘన కూడా. ఇలా ఎవరు చేస్తే, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఈ సినిమా జాగ్రత్తగా, ప్రేమతో, ఎంతో కష్టపడి చేస్తున్నారు. అందుకే ఫ్యాన్స్‌కి, మీడియా వేదికలకి ఒకే అభ్యర్థన, మాకు తోడుగా ఉండండి. అధికారిక సమాచారం రాగానే మేమే మీతో పంచుకుంటాం. మనమంతా కలసి ఈ ప్రాజెక్ట్‌ను అందంగా, బాగుపడేలా చూసుకుందాం. ఎలాంటి లీక్‌లు లేకుండా మనం సమర్థంగా ముందుకు సాగుదాం. మీ ప్రేమ, సహకారం కోసం ధన్యవాదాలు' అంటూ నోట్ విడుదల చేశారు. ఈ వార్త వైరల్ అవుతుంది.



## అన్నంటే మా అన్నే..ఆనంద్ దేవరకొండ

# అన్నదమ్ముల అనుబంధం

విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తోన్న సినిమా 'కింగ్డమ్' .ఇటీవల ఈ చిత్రం నుంచి 'అన్నా అంటేనే..' పాట విడుదలైన విషయం తెలిసిందే. అన్నదమ్ముల అనుబంధాన్ని చూపేలా ఉన్న ఆ పాట విని తాను భావోద్వేగానికి గురైనట్లు- విజయ్‌దేవరకొండ తమ్ముడు ఆనంద్ దేవరకొండ పోస్ట్ పెట్టారు. వారిద్దరి చిన్నప్పటి ఫొటోలతో చేసిన వీడియోను పంచుకున్నారు. ఈ పాట విని ఎమోషనల్ అయ్యాను. నాకెప్పుడు కష్టం వచ్చినా విజయ్ నాకోసం ముందుంటాడు. నా కలలను తనవిగా భావిస్తాడు. మన తోబుట్టువులు బయటకు కనిపించకుండానే మనపై ఎంత ప్రేమ చూపిస్తారో నాకు మా అన్నను చూసే అర్థమైంది. మన నుంచి ఏమీ ఆశించకుండానే ఎంతో ప్రేమ చూపిస్తారు. బహుశా ఈ పాట మా ఇద్దరి కోసమే రాసి ఉంటారు. అన్న అంటే నీలా ఉండాలని అంటూ విజయ్ దేవరకొండను ట్యాగ్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. తాజాగా 'కింగ్డమ్' నిర్మాత నాగవంశీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ విజయ్ దేవరకొండపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విజయ్ 'అర్జున్ రెడ్డి'లో ఒకలా కనిపించారు. 'గీత గోవిందం'లో మరోలా కనిపించారు. ఈ రెండు సినిమాల తర్వాత అతడు తన నటనకు తగిన సినిమాలు చేయలేదని అలాంటి కథలు రాలేదని ప్రేక్షకుల్లో కంప్లయింట్ ఉంది. 'కింగ్డమ్'తో అది పోతుంది. విజయ్‌కు ఈ సినిమా సరిగ్గా సరిపోతుందని అన్నారు. దీంతో 'కింగ్డమ్'పై అంచనాలు నెలకొన్నాయి.




# ఓ పోరాట వీరుడి నేపథ్యంతో కథ అల్లాం

- హరిహర వీరమల్లుపై నిర్మత ఎఎం రత్నం



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. ధర్మం కోసం పోరాడే యోధుడి పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్ రావు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. నిధి అగర్వాల్, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. జూలై 24న విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు, పాటలకు విశేష స్పందన లభించింది. ముఖ్యంగా ఇటీవల విడుదలైన ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఆ ఉత్సాహంతో ప్రచార కార్యక్రమాల్లో చిత్ర బృందం జోరు పెంచింది.జూలై 21న హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించబోతున్నారు. అలాగే తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన లెజండరీ నిర్మాత ఎ.ఎం. రత్నం.. సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. 17వ శతాబ్దం నేపథ్యంలో జరిగే కథ ఇది. బయట ప్రచారం జరుగుతున్నట్టుగా ఇది నిజ జీవిత కథ కాదు. ఓ కల్పిత పాత్రను తీసుకొని, దాని చుట్టూ కథ అల్లుకోవడం జరిగింది. హరి హర వీరమల్లు పేరు పెట్టడానికి కారణం ఏంటంటే.. హరి హర అంటే విష్ణువు, శివుడు కలయిక. అలాగే వీరుడిని సూచించేలా వీరమల్లు అని పెట్టాము. నేను 'భారతీయుడు' సహా ఎన్నో భారీ చిత్రాలను నిర్మించాను. అయితే నా సినీ జీవితంలో ఇంత సుదీర్ఘ ప్రయాణం చేసిన సినిమా ఇదే. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. అయితే ఇది పవన్ కళ్యాణ్ గారు డేట్స్ ఇచ్చినంత మాత్రాన వెంటనే పూర్తి చేయగలిగే సాధారణ చిత్రం కాదు. అత్యంత భారీ చిత్రం. సెట్స్, గ్రాఫిక్స్‌తో ముడిపడిన చారిత్రక కథ. అందుకే ఆలస్యమైంది. నేను నిర్మించిన సినిమాల్లో 90 శాతానికి పైగా విజయం సాధించాయి. ఆ అనుభవంతో చెప్తున్నాను.. హరి హర వీరమల్లు ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. నేను రూపొందించిన ఎక్కువ శాతం సినిమాలు అలాగే ఉంటాయి. జూలై 24 తెల్లవారుజాము నుంచి షోలు వేయాలని మేము భావించాము. కానీ అభిమానులు ముందురోజు రాత్రి నుంచే షోలు వేయాలని కోరుతున్నారు. వారి కోరిక మేరకు జూలై 23 రాత్రి నుంచి షోలు వేసే ఆలోచనలో ఉన్నాము. ఖుషి, బంగారం తర్వాత పవన్ కళ్యాణ్ గారితో చేసిన మూడో చిత్రమిది. పవన్ కళ్యాణ్ గారు జాతీయ నాయకుడిగా ఎదిగారు. ఆయన సినిమా వస్తుందంటే దేశవ్యాప్తంగా దృష్టి ఉంటుంది. అందుకే మేము బాధ్యతగా భావించి, మరింత శ్రద్ధగా సినిమాని రూపొందించాము. పవన్ కళ్యాణ్ గారి గౌరవానికి తగ్గట్టుగా సినిమా ఉంటుంది. అలాగే పవన్ గారి అభిమానులతో పాటు, దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను.. ఈ సినిమా మెప్పిస్తుందనే నమ్మకం ఉంది.మా అబ్బాయి అని చెప్పడం కాదు కానీ, జ్యోతికృష్ణ దర్శకత్వ ప్రతిభ చూసి ఆశ్చర్యపోయాను. మేమందరం చూడని ఓ కొత్త కోణంలో ఈ కథని చూశాడు. మన చరిత్రను ముడిపెడుతూ ఈ తరానికి చేరువయ్యేలా.. ఇండియన్ జోన్స్ తరహాలో సినిమాని గొప్పగా మలిచాడు. సాంకేతికంగా కూడా ఎంతో ఉన్నతంగా ఆలోచించాడు. జ్యోతికృష్ణ పనితీరు చూసి పవన్ కళ్యాణ్ గారు కూడా ప్రశంసించారు.

## షారూఖ్ ఖాన్‌కు గాయం..అమెరికా పయనం

బాలీవుడ్ స్టార్ హీరో షారుక్‌ఖాన్ గాయపడినట్లు వార్తలు వస్తున్నాయి. ఆయన హీరోగా తెరకెక్కుతోన్న 'కింగ్' షూటింగ్‌లో ప్రమాదం జరిగినట్లు- తెలుస్తోంది. గాయానికి సంబంధించి పూర్తి వివరాలు ఇంకా బయటకు రాలేదు. అయితే, అత్యవసర చికిత్స నిమిత్తం షారుక్ అతని బృందం అమెరికా వెళ్లినట్లు- ఆంగ్ల మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఓ యాక్షన్ సన్నివేశంలో డూప్ లేకుండా స్టంట్ చేస్తుండగా ఆయనకు గాయాలైనట్లు కథనాలు పేర్కొన్నాయి. అది తీవ్రమైన గాయం కాదని, కండరాల గాయం అని వర్గాలు తెలిపాయి. దీంతో ప్రస్తుతం జరుగుతోన్న 'కింగ్' షూటింగ్‌ను సెప్టెంబర్‌కు వాయిదా వేసినట్లు- కూడా వార్తలు వైరల్ అవుతున్నాయి. షారుక్ ఖాన్ ఆయన కుమార్తె సుహానా ఖాన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'కింగ్'. యాక్షన్ కథా నేపథ్యంలో ఈ చిత్రాన్ని సిద్ధార్థ్ ఆనంద్ రూపొందిస్తున్నారు. ఇందులో సుహానాకు తల్లి పాత్రలో రాణీ ముఖర్జీ కనిపించనున్నట్లు- సమాచారం. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు- చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.



Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.